

www.vibharenews.com

# విభారె

తెలుగు దినపత్రిక

VIBHARE TELUGU DAILY

ఆవుల పుల్లారెడ్డి సేవా సమితి
రి.నెం. 119/2015
ఆళ్ళగడ్డ, కర్నూలు జిల్లా
ఉచిత కళ్యాణ మండపం
స్వయం ఉపాధి శిక్షణ
ఉచిత రక్తదానము
ఉచిత న్యాయ సలహాలు
ఉచిత కంప్యూటర్ శిక్షణ
సంప్రదించవలసిన చిరునామా
అధ్యక్షులు ఆవుల విజయభాస్కర రెడ్డి
ఆళ్లగడ్డ
9440232308,9494498787

PUBLISHED FROM KURNOOL ఎడిటర్ : ఆవుల విజయ భాస్కర్ రెడ్డి శనివారం 01-04-2023 సంపుటి : 04 సంచిక : 187 పేజీలు : 4 వెల : రూ 3-00

## 'జగనన్న శాశ్వత భూ హక్కు-భూ రక్ష'కు అత్యంత ప్రాధాన్యం: సీఎం జగన్



తాడేపల్లి: వైఎస్సార్ జగనన్న శాశ్వత భూహక్కు, భూరక్ష పథకంపై ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి శుక్రవారం సమీక్ష నిర్వహించారు. దేశంలో ఏ రాష్ట్రంలో కూడా ఇంత పెద్ద స్థాయిలో సర్వే చేపట్టడం లేదని.. జగనన్న శాశ్వత భూ హక్కు, భూ రక్ష పథకానికి అత్యంత ప్రాధాన్యతనిస్తున్నామని సీఎం స్పష్టం చేశారు. ప్రజలకు అత్యంత ఉపయోగకరమైన కార్యక్రమం అని, అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో ఎవరూ టాంపర్ చేయలేని విధంగా పత్రాలు అందిస్తున్నామన్నారు. ఇది ఇప్పటివారికే కాకుండా భవిష్యత్తు తరాలవారికీ కూడా చాలా ఉపయోగమని సీఎం పేర్కొన్నారు. నిర్దేశించుకున్న లక్ష్యాల మేరకు సర్వే ప్రక్రియను పూర్తిచేసే దిశగా అధికారులు చర్యలు తీసుకోవాలని సీఎం సూచించారు. జాప్యానికి తావు లేకుండా కావాల్సిన సాంకేతిక పరికరాలను తెప్పించుకోవాలని సీఎం ఆదేశించారు. రెవెన్యూశాఖ పరిధిలో తొలి దశలో చేపట్టిన 2వేల గ్రామాల్లో సర్వే ప్రక్రియపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఇప్పటికే చాలావరకు పత్రాల పంపిణీ జరుగుతోందని అధికారులు వివరించారు. మే 20 నాటికి సర్వే రాళు వేసే పనితోపాటు అన్ని రకాలుగా సర్వే ప్రక్రియ పూర్తిచేయాలన్న సీఎం.. అవసరమైనంతమేర రోవర్లను ఆర్డర్ చేయాలని సూచించారు. దీనివల్ల అనుకున్న సమయానికే సర్వే ప్రక్రియ పూర్తవుతుందని సీఎం అన్నారు. అలాగే ప్రతి గ్రామ సచివాలయంలో సర్వేకోసం పరికరాలు ఉండాలన్న సీఎం.. రోవర్ తరహా... పరికరాలు తప్పకుండా ఉండేలా చూసుకోవాలన్నారు. దీనివల్ల సర్వేయర్ పూర్తిస్థాయిలో తన పనిని పూర్తి చేసుకునే అవకాశం ఉంటుందన్నారు. అందుబాటులో ఉన్న సాంకేతిక పరికరాలపై ఆలోచనలు చేయాలని సీఎం పేర్కొన్నారు. సర్వే పూర్తైన తర్వాత సరిహద్దులు వద్ద వేసేందుకు 31 లక్షల సర్వే రాళ్లను సిద్ధంచేశామని అధికారులు తెలిపారు. రోజుకు 50 వేల సర్వే రాళ్ల చొప్పున సరఫరా చేసేందుకు ప్రణాళిక వేసుకున్నామని అధికారులు తెలిపారు. తర్వాత దశల్లో జరిగే సర్వే ప్రక్రియ కోసం రాళ్ల కొరత రాకుండా ముందస్తుగానే సన్నాహాలు చేసుకోవాలని సీఎం సూచించారు. మున్సిపల్ ప్రాంతాల్లో చేయాల్సిన సర్వేకోసం సన్నాహాలు చేసుకుంటున్నామని మున్సిపల్ శాఖ అధికారులు తెలిపారు. దీనికి సంబంధించి డేటా క్రోడీకరణ జరుగుతుందన్నారు. నిర్దేశించుకున్న టైం లైన్స్ ప్రకారం కచ్చితంగా సర్వే ప్రాంతాల్లో పూర్తిచేయాలని సీఎం ఆదేశించారు. ఏప్రిల్ మూడో వారం నాటికి 300 గ్రామాల్లో సర్వే ప్రక్రియ పూర్తవుతుందన్న పంచాయతీరాజ్ అధికారులు.. డిసెంబరులోగా మొత్తం అన్ని గ్రామాల్లో ఈ సర్వే పూర్తి చేసేదిశగా లక్ష్యాలను పెట్టుకున్నామని సీఎంకు వివరించారు.

## మందడంలో బీజేపీ నేతల వీరంగం.. దళితులపై దాడి



అమరావతి: మందడంలో బీజేపీ నేతలు వీరంగం సృష్టించారు. దీక్ష శిబిరం వద్ద దళితులపై బీజేపీ నేత సత్యకుమార్ అనుచరులు దాడికి పాల్పడ్డారు. సత్యకుమార్ అనుచరుల తీరుపై బహుజన పరిరక్షణ సమితి ఆగ్రహం వ్యక్తం చేసింది. సత్యకుమార్ వాహనాన్ని అడ్డుకున్న బహుజన పరిరక్షణ సమితి నేతలు.. ఆయనకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. బహుజన పరిరక్షణ సమితి ఆందోళనతో ఉద్రిక్తత చోటుచేసుకుంది. సత్యకుమార్ అనుచరులు దౌర్జన్యంగా వ్యవహరించారని ఆడవాళ్లని చూడకుండా టెంట్‌లో నుంచి లాక్కొచ్చారన్నారు. బీజేపీ ముసుగులో టీడీపీ నాయకులు వచ్చి వీరంగం సృష్టించారని, ఆదినారాయణరెడ్డి, సత్యకుమార్‌ను వెంటనే అరెస్ట్ చేయాలని వికేంద్రీకరణ మద్దతుదారులు డిమాండ్ చేశారు. ఇదంతా చంద్రబాబు వెనుకుండి నడిపిస్తున్నారని మండిపడ్డారు. మాజీ మంత్రి ఆదినారాయణ పిచ్చొడిలా మాట్లాడుతున్నారని ఎంపీ నందిగం సురేష్ మండిపడ్డారు. "సీఎంపై ఇష్టమొచ్చినట్లు మాట్లాడుతున్నారు. అభివృద్ధి వికేంద్రీకరణకు దీక్ష వద్దకు వచ్చి రెచ్చగొడుతున్నారు. సత్యకుమార్ అనుచరులు దళితులపై దాడి చేశారు" అని ఎంపీ సురేష్ నిప్పులు చెరిగారు.

## ఏపీకి వర్షసూచన.. నాలుగు రోజులు వానలే..

విశాఖపట్నం: ఏపీలో మరో నాలుగు రోజులు తేలికపాటి వర్షాలు కురవనున్నాయి. కొద్దిరోజులుగా రాష్ట్రంలో చెదురుమదురుగా వానలు పడుతున్నాయి. ప్రస్తుతం ఉత్తర ఛత్తీస్‌గఢ్ నుంచి దక్షిణ తమిళనాడు వరకు విదర్భ, కర్ణాటకల మీదుగా ఉపరితల ద్రోణి కొనసాగుతోంది. దీని ప్రభావంతో ఉత్తర కోస్తా, దక్షిణ కోస్తా, రాయలసీమల్లో అక్కడక్కడ తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణశాఖ గురువారం తెలిపింది. అదే సమయంలో గంటకు 30-40 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు కూడా వీస్తాయని, కొన్నిచోట్ల ఉరుములు, మెరుపులు సంభవిస్తాయని పేర్కొంది. అక్కడక్కడ పిడుగులు పడే అవకాశం ఉందని తెలిపింది. గురువారం పార్వతీపురం మన్యం జిల్లా బలిజపేటలో 2.6 సెంటీమీటర్లు, అన్నమయ్య జిల్లా నూతనకల్వలో 2 సెంటీమీటర్ల వర్షపాతం నమోదైంది.

## వైఎస్ షర్మిల బైఠాయింపు..అరెస్టు

హైదరాబాద్ వైఎస్సార్ తెలంగాణ పార్టీ అధినేత్రి షర్మిల శుక్రవారం ఉదయం టీఎస్పీఎస్సీ కార్యాలయానికి నడుచుకుంటూ వచ్చారు. తరువాత అక్కడ రోడ్డు పై బైఠాయించడంతో ఆమెను పోలీసులు అరెస్ట్ చేసి బెగం బజార్ పోలీసు స్టేషన్ కు తరలించారు. ఈ నేపథ్యంలో అక్కడ ఉద్రిక్తత నెలకొంది. పార్టీ కార్యకర్తలు పెద్ద పెట్టున నినాదాలు చేసారు. వైఎస్ షర్మిల లతో పాటు వెంట వచ్చిన కార్యకర్తలను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. షర్మిల మాట్లాడుతూ సర్వీసు కమిషన్ పేపర్ లీకేజీ లో చిన్న వాళ్ళను దోషులుగా చిత్రీకరిస్తున్నారు. పెద్ద వ్యక్తులను తప్పించే ప్రయత్నం చేస్తున్నారు. టీఎస్పీఎస్సీ ముందు ఆందోళన అంటే హౌజ్ అరెస్ట్ లు చేస్తున్నారు. నేను బయటకు వెళ్ళాలి అంటే ఇతర కారణాలు చూపించి హౌజ్ అరెస్ట్ చేస్తున్నారని ఆరోపించారు. నిరుద్యోగులకు న్యాయం చేయాలని నిన్న రాత్రి ఇంటి నుంచి బయటకు వచ్చాను. ఒక హోటల్ రూం లో తలదాచుకుని ఉండాల్సిన పరిస్థితి వుంది. నాకు లుక్ అవుట్ ఆర్డర్ నోటీస్ ఇచ్చారు. నా ఇంటి చుట్టూ వందల మంది పోలీసులను పెట్టారు. నాకు లుక్ అవుట్ ఆర్డర్ ఇవ్వడానికి నేను ఏమైనా క్రిమినల్ నా అని ఆమె ప్రశ్నించారు.




## ఉత్సాహంగా జీ 20 సమ్మిట్

విశాఖపట్టణం, మార్చి 31, (న్యూస్ పల్స్)విశాఖ సాగరతీరంలో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తోన్న జీ-20 సదస్సు ఉత్సాహంగా జరుగుతోంది. వన్ ఎర్త్, వన్ ఫ్యామిలీ, వన్ ఫ్యూచర్ థీమ్‌తో తలపెట్టిన ఈ అంతర్జాతీయ సదస్సు.. ఆర్థికాభివృద్ధిలో పరస్పర సహకారం, వ్యాపార, వాణిజ్యాభివృద్ధిలో పరస్పర ఒప్పందాలపై విస్తృతస్థాయి చర్చలు జరిగాయి. అంతర్జాతీయ ప్రతినిధులు జీ 20 సమ్మిట్‌లో పలు అంశాలపై జరుగుతున్న చర్చల్లో పూర్తిగా నిమగ్నమయ్యారు. విశాఖపట్నంలో నాలుగు రోజుల పాటు జరిగే ఉ ? 20 సమ్మిట్ మూడో రోజు క్షేత్ర పర్యటనతో ఆసక్తికరంగా మారింది. ఇన్ఫ్రాస్ట్రక్చర్ వర్కింగ్ గ్రూప్ సమావేశం జరుగుతున్న నేపథ్యంలో ఈరోజు ఆ ప్రతినిధి బృందం విశాఖ లో క్షేత్ర పర్యటన చేపట్టింది. ప్రపంచ దేశాలనుంచి వచ్చిన ప్రతినిధి బృందం.. అంతర్జాతీయ ఆర్థిక సంస్థల సహకారంతో నడుస్తున్న పలు ప్రాజెక్టులను సందర్శించింది. ఏషియన్ డెవలప్మెంట్ బ్యాంక్ సహకారంతో నడుస్తున్న 24 బై 7 తాగు నీటి సరఫరాని ఈ బృందం పరిశీలించింది. ాఇఅఆ సహకారంతో నిర్మించిన ఫ్లోటింగ్ సోలార్ ప్లాంట్ని సైతం అంతర్జాతీయ ప్రతినిధి బృందం సందర్శించంది. ఇక ప్రైవేట్ పెట్టుబడులతో నిర్వహిస్తోన్న చెత్త నుంచి విద్యుత్ తయారు చేసే కేంద్రాలను సందర్శించింది జీ 20 సమ్మిట్‌కి విచ్చేసిన విదేశీ బృందం.

## రైతులకు సాయం చేయడంలోనూ కులకోణం ఏమిటి?

### నిప్పులు చెరిగిన జనసేన అధ్యక్షుడు పవన్ కల్యాణ్



అమరావతి మార్చ్ 31 రాష్ట్రంలో 3 వేల మంది కౌలురైతులు ఆత్మహత్యకు పాల్పడ్డా.. జగన్ ప్రభుత్వంలో స్పందన లేదని జనసేన అధ్యక్షుడు పవన్ కల్యాణ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. రైతులకు సాయం చేయడంలోనూ కులకోణం ఏమిటి? అని పవన్ కల్యాణ్ ప్రశ్నించారు. ఏపీలో 80 శాతం వరి పంట కౌలు రైతుల సేద్యం నుంచి వస్తున్నదే అని పవన్ అన్నారు. రైతు స్వరాజ్య వేదిక రాష్ట్ర కమిటీతో పవన్ సమావేశమయ్యారు. కౌలు రైతుల స్థితిగతులపై పవన్‌కు ప్రతినిధులు నివేదిక అందచేశారు. రైతాంగ కష్టాలపై త్వరలో జనసేన రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహిస్తోందని, రైతు సమస్యలపై జనసేన పోరాడుతోందని నాదెండ్ల మనోహర్ తెలిపారు. ఇటీవల చనిపోయిన బిడ్డను తరలించేందుకు అంబులెన్స్ అడిగితే ఇవ్వని పాషాణ ప్రభుత్వమని పవన్ కల్యాణ్ మండిపడ్డారు. ఆస్పత్రులను మెరుగుపరచని వైసీపీ పెద్దలు, విశాఖను రాజధానిగా అభివృద్ధి చేసేస్తారట అని పవన్ విమర్శించారు. బిడ్డ మృతదేహంతో 120 కిలోమీటర్ల దూరం మోటార్ సైకిల్‌పై వెళ్లిన ఆ గిరిజన దంపతులకు సీఎం జగన్ క్షమాపణలు చెప్పాలని పవన్ కల్యాణ్ డిమాండ్ చేశారు. కేజీహెచ్‌లో గిరిజనులకు సాయపడేందుకు ఎస్టీ సెల్ ఉన్నా, ఆసుపత్రిలో ఉన్నతాధికారులు ఉన్నా పట్టించుకోకపోవడం అమానవీయమని పవన్ అన్నారు. ఆస్పత్రుల నిర్వహణ, ప్రజారోగ్యంపై పాలకులు ఎంత శ్రద్ధ చూపుతున్నారో అర్థం చేసుకోవచ్చుని ఈ సందర్భంగా పవన్ కల్యాణ్ గుర్తు చేశారు. ఈ తరహా ఘటన మన రాష్ట్రంలో మొదటిది కాదని, కొద్ది నెలల కిందటే తిరుపతి రుయా ఆసుపత్రి నుంచి బిడ్డ మృతదేహాన్ని తరలించేందుకు ఓ తండ్రిపడ్డ ఆవేదనను రాష్ట్ర ప్రజలు మరచిపోలేదన్నారు. మచిలీపట్నం సముద్ర తీరంలో ఓ బాలుడు చనిపోతే ఆ బిడ్డ మృతదేహాన్ని బంధువులు బైక్ మీద తీసుకువెళ్లారని, ఆసుపత్రుల్లో ఉన్న మహాప్రస్థానం వాహనాల పథకం ఏమైంది? అని పవన్ కల్యాణ్ ప్రశ్నించారు.

## యువగళం పాదయాత్రలో మరో మైలురాయి

### 700 కిలోమీటర్లు పాదయాత్ర పూర్తి చేసిన లోకేశ్

అనంతపురం రాష్ట్రంలో యువత , మహిళలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారమే లక్ష్యంగా తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ చేపట్టిన యువగళం పాదయాత్ర నిర్విరామంగా కొనసాగుతోంది. 2023 జనవరి 27న ప్రారంభమైన పాదయాత్ర నేటికి 55వ రోజుకి చేరుకుంది. అలాగే 700 కిలో మీటర్లు పూర్తి చేసుకుని మరో మైలురాయిని తన ఖాతాలో వేసుకుంది. రాష్ట్రంలో యువత , మహిళలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారమే లక్ష్యంగా తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ చేపట్టిన యువగళం పాదయాత్ర నిర్విరామంగా కొనసాగుతోంది. 2023 జనవరి 27న ప్రారంభమైన పాదయాత్ర నేటికి 55వ రోజుకి చేరుకుంది. అలాగే 700 కిలో మీటర్లు పూర్తి చేసుకుని మరో మైలురాయిని తన ఖాతాలో వేసుకుంది. అనంతపురం జిల్లా గుట్టూరు వద్ద 700కిలో మీటర్ల పాదయాత్ర పూర్తి చేశారు. అనంతపురం జిల్లా గుట్టూరు వద్ద 700కిలో మీటర్ల పాదయాత్ర పూర్తి చేశారు.



## అమరావతి రైతులకు సత్యకుమార్ మద్దతు

### రైతుల సభకు వెళ్లివస్తున్న బిజెపి నేత కారుపై దాడి
### అద్దాలు ధ్వంసం చేసిన దుండుగులు
### జగన్ ప్రోద్బలంతోనే అని సత్యాకుమార్ మండిపాటు

అమరావతి, మార్చి 31(ఆర్ఎన్ఎ): అమరావతి రైతులకు మద్దతుగా వెళ్లిన బిజెపి నేత సత్యకుమార్ కారుపై దాడి జరిగింది. రాష్ట్ర రాజధాని అమరావతి కోసం రైతులు చేపట్టిన ఉద్యమం 1200 రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా అమరావతి రైతులు, మహిళలకు వివిధ రాజకీయ పార్టీల నేతలు సంఘీభావం ప్రకటించారు. ప్రస్తుతం రాజధాని రైతుల ఆందోళన కొనసాగుతోంది. అయితే అమరావతి రాజధాని ప్రాంతంలో బీజేపీ నేత సత్య కుమార్ కారుపై దాడి జరిగింది. అమరావతి ఉద్యమం 1200 రోజుల కార్యక్రమానికి హాజరై వెళ్తున్న సత్య కుమార్ కారుపై మూడు రాజధానుల అనుకూల శిబిరానికి చెందిన వ్యక్తులు దాడికి పాల్పడ్డారు. దాడిలో సత్యకుమార్ కారు అద్దాలు ధ్వంసం అయ్యాయి. ఆందోళనకారులను పోలీసులు అడ్డుకుని అరెస్ట్ చేసి సత్యకుమార్‌ను అక్కడి నుంచి తరలించారు. ఒక్కసారిగా సత్యకుమార్ కారుపై దాడి చేయడంలో తీవ్ర ఉద్రిక్తత నెలకొంది. పోలీసులు వారిని చెదరగొట్టారు. అయితే ఉద్దండరాయునిపాలెం వద్దకు సత్యకుమార్ కారు వచ్చిన సమయంలో కొందరు మూడు రాజధానులకు అనుకూలంగా నినాదాలు చేశారు. మూడు రాజధానులకు మద్దతి ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ క్రమంలోనే వారు సత్యకుమార్ కారుపై దాడి చేయడంతో పోలీసులు ఆందోళనకారులను అదుపులోకి తీసుకున్నారు. ఈ దీక్ష శిబిరం నుంచి సత్యకుమార్ తుళ్లూరులో బీజేపీ కార్యకర్తలను పరామర్శించేందుకు వెళ్తున్న సమయంలో ఉద్దండరాయునిపాలెం వద్ద ఈ ఘటన చోటు చేసుకుంది. దుండగుల దాడి నుంచి తప్పించుకునేందుకు సత్యకుమార్ అనుచరులు ప్రయత్నించారు. ఇదిలావుంటే పథకం ప్రకారమే తనపై దాడి చేశారని బీజేపీ నేత సత్యకుమార్ ఆరోపించారు. తన కారును పోలీసులే ఆపారని.. ఎందుకు ఆపారని అడిగే లోపే తన వాహనంపై వైసీపీ గూండాలు దాడి చేశారని సత్యకుమార్ ఆగ్రహం వ్యక్తం చేశారు. కారుపై రాళ్ల దాడి జరుగుతున్నా పోలీసులు పట్టించుకోలేదని, దాడిపై డీఎస్పీ సమాధానం చెప్పాలని బీజేపీ నేత సత్యకుమార్ డిమాండ్ చేశారు. జగన్‌రెడ్డి తగిన మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందని, ఏపీలో వైసీపీ అరాచకానికి అడ్డుకట్ట వేస్తామని సత్యకుమార్ హెచ్చరించారు. ఆదినారాయణరెడ్డి తప్పించుకున్నా రని ఎంపీ సురేష్ అన్నారంటే అర్థం ఏంటి?, ఆదినారాయణ రెడ్డి మీద బాబాయ్ గొడ్డలి పోటు పడేదా?' అని సత్యకుమార్ ప్రశ్నించారు. తాడేపల్లి నుంచే పోలీసులకు ఆదేశాలని,

తాను డీజీపీకి ఫోన్ చేస్తే స్పందించడం లేదన్నారు. జగన్‌రెడ్డి గుర్తు పెట్టుకో.. తమరే కాదు.. తాము కడప జిల్లా నుంచే వచ్చామని, పోలీసులను అడ్డం పెట్టుకుని డ్రామాలు ఎందుకు? అని ప్రశ్నించారు. జగన్ రెడ్డి మోసాలను ప్రశ్నిస్తే... దాడి చేస్తారా?, పార్టీలో చర్చించి భవిష్యత్తు కార్యాచరణ ప్రకటిస్తామని సత్యకుమార్ స్పష్టం చేశారు. మీడియా సమావేశంలో ఆదినారాయణ రెడ్డి కూడా పాల్గొన్నారు.

# సంపాదకీయం

శనివారం 01-04-2023


## ముక్కుసూటితనంతో ఎదురుదెబ్బలు

తెలుగు సినిమా అభిమానులకు ఎన్టీవోడుగా ఆత్మీయుడైన ఎన్టీయార్ 1982 మార్చి 29న టీడీపీని స్థాపించారు. పార్టీ స్థాపించి నేటికి సరిగ్గా నలభై ఏళ్ళు. పార్టీ స్థాపించిన తొమ్మిది నెలల్లోనే ఎన్టీయార్ అధికారంలోకి వచ్చారు. ఆ తర్వాత కొన్ని నెలలకే దేశంలో కాంగ్రెస్ పార్టీకి నేషనల్ ఫ్రంట్ పేరుతో ఒక ప్రత్యామ్నాయ రాజకీయ వేదికను ఏర్పాటు చేశారు. సినిమాల్లో తను నటించిన వివిధ పాత్రల నేపథ్యం వల్లనో మరో కారణమో కానీ ఎన్టీయార్ కు పేదప్రజలంటే అభిమానం కాస్త ఎక్కువే. అందుకే ఆయన పాలనలో ప్రజలకు, ప్రత్యేకించి పేద ప్రజలకు మేలు జరిగే నిర్ణయాలు, పనులు అనేకం జరిగాయి.ప్రజలు ఎన్టీయార్ లో శ్రీకృష్ణుణ్ణి, శ్రీరాముణ్ణి చూసుకునే వారు. అంతటి ప్రజాదరణ పొందారు ఎన్టీయార్. అలాంటి వ్యక్తి రాజకీయాల్లో అనేక ఎదురుదెబ్బలు తినాల్సి వచ్చింది. సినిమాల్లో హీరో వేరు, సినిమాల్లో రాజకీయాలు వేరు. నిజ జీవితంలో హీరోలు, రాజకీయాలు వేరు అని తెలియడానికి ఆయన రెండు సందర్భాల్లో గట్టి దెబ్బలే తిన్నారు. ఎన్టీయార్ లో ముక్కుసూటితనం ఎక్కువ. అలాగే ఓ నిర్ణయం తీసుకున్నాక వెనక్కి తగ్గడం ఆయనకు ఇష్టం ఉండేది కాదు. రాజకీయాల్లో ఎత్తులు, పై ఎత్తులు ఉంటాయి. కానీ ఎన్టీయార్ కు అలాంటి జిత్తులు తెలియవు. బ్రహ్మ ముహూర్తాన నిద్ర లేచినప్పుడు తనకు ఏది అనిపిస్తుందో ఇంచుమించు అవే పనులు చేస్తుండేవారు. ఎన్టీయార్ కు సలహాలిచ్చే సాహసం కూడా ఎవరూ చేసేవారు కాదు. నిర్ణయాలు ఆయనవే. వాటి ఫలితాలు కూడా ఆయనవే. ఓ నిర్ణయం తీసుకున్నాక వెనకడుగు వేసే పరిస్థితి ఉండేది కాదు. మంత్రి వర్గాన్ని రద్దు చేయడం, శాసన సభను రద్దు చేయడం, నాయకులను పార్టీ నుండి బహిష్కరించడం, లక్ష్మీ పార్వతిని పెళ్ళి చేసుకోవడం ... ఇలా అనేకానేక నిర్ణయాలు ఎన్టీయార్ తీసుకున్నారు. వాటి ఫలితాలను కూడా ఆయనే అనుభవించారు. ఆయన రాజకీయ జీవితంలో తన నిర్ణయాలను పునఃసమీక్షించుకున్న సందర్భాలు లేవనే చెప్పాలి. ఆ నిర్ణయాల ఫలితాలు ఎలా ఉన్నా ఆయన వెనకడుగు వేయలేదు.ఇటీవల కాలంలో బాలకృష్ణ ఇంటర్వ్యూలో చంద్రబాబు నాయుడు చెప్పినట్టు తన నిర్ణయాలపై ఎన్టీయార్ పునఃసమీక్ష చేసేవారు కాదు. 1995 ఆగస్టు సంక్షోభంలో "కొన్ని అంశాలపై పునఃసమీక్ష అవసరం అని నేను మూడు గంటలసేపు బ్రతిమాలినా ఆయన వినలేదు" అని ఎన్టీయార్ గురించి చంద్రబాబు నాయుడు ఆ ఇంటర్వ్యూలో చెప్పారు. ఎన్టీయార్ ముక్కుసూటి మనిషి కాబట్టి తన నిర్ణయాన్ని సమీక్షించుకున్నా, తిరుగుబాటు ఎమ్మెల్యేల తరపున రాయబారం నడిపిన చంద్రబాబు చెప్పిన అంశాలు అంగీకరించినా పరిస్థితులు భిన్నంగా ఉండేవి. రాజకీయాల్లో ముక్కుసూటిగా వ్యవహరించిన నేతల్లో ఎన్టీయార్ కంటే ముందు ఇందిరాగాంధీ ఉన్నారు. ఆమె కూడా పేద ప్రజల పట్ల ప్రత్యేక అభిమానంతో ఉండేవారు. కాంగ్రెస్ పార్టీలో ఉద్దండులైన కామరాజ్, నిజలింగప్ప వంటి నేతలతో వైరం వచ్చినా, పార్టీ నుండి తనను బహిష్కరించినా తాను వేరే పార్టీ పెట్టుకోవాల్సి వచ్చినా ఇందిరా గాంధీ వెనకడుగు వేయలేదు. తన నిర్ణయాలను పునఃసమీక్షించుకోలేదు. ఉద్దండులను, కురువృద్ధులను ఢీ కొట్టి రాజకీయాలు నడిపారు. తేడా ఏంటంటే..? ఈ ఇద్దరి మధ్య తేడా ఏమంటే ఎదురు దెబ్బ తగిలినప్పుడు తట్టుకోగల వయసు ఇందిరా గాంధీకి ఉంది, ఎన్టీయార్ కు లేదు. అప్పటికే ఆయన ఏడు పదుల వయసులో ఉన్నారు. శరీరం, ఆరోగ్యం సహకరించక ఇందిరా గాంధీలా ఎదురు తిరిగి నిలబడలేక పోయారు. వయోభారం తన ముక్కుసూటి తనానికి అపజయాన్ని తెచ్చి పెట్టింది. ఇప్పుడు జగన్మోహన్ రెడ్డి కూడా ఇంచుమించు అలా ముక్కుసూటిగానే పోతున్నారు. అధికారం చేతిలో ఉండి, డబ్బుకు కొదవ లేకపోయినా మూడు పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానాలు, అసెంబ్లీ నుండి మరో ఎమ్మెల్సీ స్థానంలో జగన్ ఓడిపోయారు. బేరసారాలు చేసి గెలవాలనుకుంటే ప్రతిపక్షంలో ఉన్న పార్టీలకంటే అధికారంలో ఉన్న పార్టీకే అవకాశాలు ఎక్కువ ఉంటాయనేది జగమెరిగిన సత్యం. అధికార పార్టీకి ఉండే వనరులు, అవకాశాలు కాస్త ఎక్కువే. అయినా తన ముక్కుసూటితనం ఆయనకు ఓటమిని తెచ్చింది. డబ్బు మాత్రమే కాదు కాస్త లౌక్యంగా వ్యవహరించినా ఓటమి దరిదాపుల్లోకి వచ్చేది కాదు. క్రాస్ ఓటింగ్ చేసిన నలుగురు ఎమ్మెల్యేలతో లౌక్యంగా మాట్లాడినా, నాలుక మడతేసి హామీలు ఇచ్చినా ఆ నాలుగు ఓట్లు కాపాడుకోవడమే కాదు మరో నాలుగు ఓట్లు ప్రతిపక్షం నుండి తెచ్చుకునేవారు. కానీ అలా జరగలేదు. కారణం ఏమంటే ముక్కుసూటి తనం.తాను అనుకున్నదాన్నుండి, తాను తీసుకున్న నిర్ణయం నుండి పక్కకు తప్పుకోకపోవడం లేదా తన నిర్ణయాలను పునఃసమీక్షించుకోక పోవడం వంటి తత్త్వం. అదే ఇబ్బంది పెడుతుందా? ఈ ముక్కుసూటి తత్త్వం, పునఃసమీక్ష లేని నిర్ణయాలు తీసుకోవడం... తాత్కాలిక లబ్ధి కోసం రాజకీయం చేయకపోవడం అప్పట్లో ఇందిరా గాంధీని, ఆ తర్వాత ఎన్టీయార్ ను ఇబ్బంది పెట్టింది. ఓటమికి గురిచేసింది. ఈ ముక్కుసూటి తత్వమే ఇప్పుడు జగన్ ను ఇబ్బంది పెడుతోంది. ఇలాంటి వారు గెలుపైనా, ఓటమైనా తమ ఖాతాలోనే వేసుకుంటారు. 2009లో వై ఎస్ రాజశేఖర్ రెడ్డి కూడా పార్టీ పొత్తు ప్రతిపాదనలు తిరస్కరిస్తూ గెలుపైనా, ఓటమి అయినా పూర్తి బాధ్యత నాదే అన్నారు. ఆయన అప్పుడు గెలిచారు. అయితే ఈ ముక్కుసూటి తనానికి విజయం అన్నివేళలా వెన్నంటి రాదు. పరాజయం మాత్రం తరచూ తలుపు తోసుకుని వచ్చేస్తుంది.

# క్యాబినెట్ లోకి బాలనేని, కొడాలి..?



విజయవాడ, మార్చి 31, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి జగన్ ముచ్చటగా మూడోసారి తన కేబినెట్ పునర్వ్యవస్థీకరణకు సిద్ధమయ్యారా? అంటే ఔననే అంటున్నారు పరిశీలకులు. ఇందుకోసం ముహూర్తం కూడా ఖరారైందని అందుకే ఇటీవల గవర్నర్ అబ్దుల్ నజీర్‌తో భేటీ అయ్యారనీ, ఆ భేటీలో మంత్రివర్గ పునర్వ్యవస్థీకరణ గురించే ఆయనతో చర్చించారనీ అంటున్నారు. రేపో మాపో..ఇంకా స్పష్టంగా చెప్పాలంటే మార్చి 31 లేదా ఏప్రిల్ మొదటి వారంలో జగన్ కేబినెట్ పునర్వ్యవస్థీకరణ ఉంటుందని చెబుతున్నారు. ఈ సారి కేబినెట్ పునర్వ్యవస్థీకరణలో ముగ్గురు నుంచి ఐదుగురి వరకూ కొత్త వారికి అవకాశం ఉంటుందని చెబుతున్నారు. కొడాలి నాని, బాలినేని శ్రీనివాసరెడ్డి, నల్లపురెడ్డి ప్రసన్నకుమార్ రెడ్డితోపాటు ఉత్తరాంధ్ర, పశ్చిమ, తూర్పు రాయలసీమ ప్రాంతాల నుంచి ఇద్దరిని తీసుకునే అవకాశం ఉందనే చర్చ పార్టీ వర్గాలలో జోరుగా కొనసాగుతోంది.అలాగే ఇద్దరు ముగ్గురు ప్రస్తుత మంత్రులకు ఉద్వాసన కూడా ఉంటుందని అంటున్నారు. కొడాలి నానికి మరోసారి మంత్రిగా అవకాశం ఇవ్వాలని సీఎం డిసైడైపోయారని చెబుతున్నారు. ముఖ్యమంత్రి వైయస్ జగన్ నిర్ణయించినట్లు తెలుస్తోంది. ఎందుకంటే. ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో విపక్షాలపై ఘాటు విమర్శలు చేయాలంటే కొడాలి వంటి మంత్రి తన కేబినెట్ లో ఉండాలని జగన్ భావిస్తున్నారని చెబుతున్నారు. అదీకాక జగన్ రెండోసారి... తన కేబినెట్ కూర్పులో.. కొడాలి నాని సామాజిక వర్గానికి చెందిన వారిని తీసుకోదు. ఇదే అంశాన్ని మైలవరం ఎమ్మెల్యే వసంత కృష్ణ ప్రసాద్ తండ్రి వసంత నాగేశ్వరరావు బహిరంగంగానే సీఎం జగన్‌పై విమర్శలు సైతం గుప్పించిన సంగతి తెలిసిందే. అలాంటి వేళ కొడాలి నానినీ మళ్లీ కేబినెట్‌లోకి తీసుకుంటే.. అన్ని నొప్పులకు ఒకటే పెయిన్ కిల్లర్ ట్యాబ్లెట్ లాగా... అందరికీ.. అన్నిటికి ఒకటే సమాధానం అవుతుందని సీఎం జగన్ భావిస్తున్నారన్న టాక్ అయితే పార్టీలో గట్టిగా వినిపిస్తోంది. ఇక ఒంగోలు ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాసరెడ్డి.. జగన్ తొలి కెబినెట్‌లో మంత్రిగా పని చేశారు. అదీకాక ముఖ్యమంత్రి జగన్‌కు సమీప బంధువు. కానీ రెండో సారి కేబినెట్ కూర్పులో క్యాస్ట్ ఈక్వేషన్ కారణంగా.. ఆయనను తప్పించడంతో.. బాలినేని శ్రీనివాసరెడ్డి అలా ఇలా కాదు.. ఓ రేంజ్‌లో హర్ట్ అయి బుంగ మూతి పెట్టుకొన్నారు. బహిరంగంగా నిరసన కూడా వ్యక్తం చేశారు. నెల్లూరు, తిరుపతి, కడప జిల్లాలకు పార్టీ రీజనల్ కో ఆర్డినేటర్‌గా కూడా బాలినేని శ్రీనివాసరెడ్డి వ్యవహరిస్తున్నారు. అయితే ఉమ్మడి నెల్లూరు జిల్లాలోని ఫ్యాన్ పార్టీలో అసంతృప్తి జ్వాలలు మిన్నంటాయి. ఆ క్రమంలో ఇటీవల జరిగిన ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ ఎన్నికల్లో ప్రతిపక్ష టీడీపీ అభ్యర్థి విజయం నేపథ్యంలో అధికార పార్టీ ఎమ్మెల్యేలు ఆనం రామనారాయణరెడ్డి, కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి, మేకపాటి చంద్రశేఖరరెడ్డిలపై పార్టీ అధిష్టానం సస్పెన్షన్ వేటు వేసింది. అలాగే ఇదే జిల్లాకు చెందిన కొవూరు ఎమ్మెల్యే నల్లపురెడ్డి ప్రసన్నకుమార్ రెడ్డితోపాటు మరి కొందరు కూడా పార్టీకి గుడ్ బై



చెప్పేస్తారంటూ సామాజిక మాధ్యమంలో ఓ రేంజ్ లో కథనాలు అయితే వెలువడుతున్న నేపథ్యంలో నెల్లూరు జిల్లాలో పార్టీలో ఉన్న అసమ్మతిని తగ్గించి.. వచ్చే ఎన్నికల్లో జిల్లాలో మళ్లీ పార్టీ క్లీన్ స్వీప్ చేయించేందుకు బాలినేనితోపాటు నల్లపురెడ్డి ప్రసన్నకుమార్ రెడ్డిని కెబినెట్‌లోకి తీసుకోవాలని జగన్ భావిస్తున్నట్లు చెబుతున్నారు. ఇక గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో మూడు సీట్లు.. గంపగుత్తగా టీడీపీ ఖాతాలోకి వెళ్లిపోయాయి. దీంతో అటు ఉత్తరాంధ్ర, ఇటు తూర్పు పశ్చిమ రాయలసీమ ప్రాంతాల నుంచి ఇద్దరిని కెబినెట్‌లో తీసుకొంటారని.. ఆ క్రమంలోనే ఆయా ప్రాంతాలకు చెందిన ప్రస్తుత కెబినెట్‌లోని మంత్రులకు ఉద్వాసన తప్పదన్న చర్చ జోరుగా సాగుతోంది. మార్చి 14న జరిగిన కెబినెట్ భేటీలో.. ఈ ఎమ్మెల్సీ ఎన్నికల్లో అన్ని స్థానాల్లో మన పార్టీ అభ్యర్థులే గెలవాలని.. మంత్రుల పని తీరును గమనిస్తున్నానని.. ఈ ఎన్నికల్లో తేడా వస్తే.. కెబినెట్‌లో మార్పులు చేర్పులు తథ్యమంటూ ముఖ్యమంత్రి జగన్ హెచ్చరించిన విషయాన్ని పార్టీ శ్రేణులు ఈ సందర్భంగా గుర్తు చేస్తున్నారు

# అచ్చెన్న వర్సెస్ దువ్వాడ



శ్రీకాకుళం, మార్చి 31, శ్రీకాకుళం జిల్లా రాజకీయాలలో టెక్కలికి ఓ ప్రత్యేకత ఉంది. టెక్కలి నియోజకవర్గం నుంచి ఎంతో మంది నాయకులు రాజకీయాలలో తమకంటూ ప్రత్యేక గుర్తింపు పొందారు. ఎవరి పరిధిల్లో వారు రాణించి మంచి పేరు తెచ్చుకున్నారు. అటువంటి టెక్కలిలో రాజకీయాలు ఇప్పుడు తరుచూ వివాదాస్పదమవుతున్నాయి. ప్రత్యేకించి అధికార పార్టీ నాయకుల ఆగడాలు దుమారం రేపుతున్నాయి. వైసీపీ గ్రూపుల గోల ఒక వైపు పార్టీలో కలకలం సృష్టిస్తుంటే మరో వైపు అధికారం అండదండలతో ఎమ్మెల్సీ అనుచరులు చేస్తున్న పనులు చర్చణీయాంశమవుతుంది. పార్టీకే చెడ్డపేరు తెచ్చేలా వారి చేష్టలు ఉంటున్నాయన్న విమర్శలు వైసీపీ వర్గాల నుంచే వినిపిస్తున్నాయి. తాజాగా టెక్కలి ప్రధాన మార్గంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు కింజరాపు అచ్చెన్నాయుడు జన్మదినోత్సవం సందర్భంగా తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలపై ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీనివాస్ పోస్టర్లను ఆయన అనుచరులు అతికించారు.టెక్కలి నియోజకవర్గ నాయకుడు, పేదల పెన్నిది ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీనివాస్ కి శ్రీరామ నవమి శుభాకాంక్షలు అంటూ ఆయన అభిమానులు, ప్రజాప్రతినిధు కార్యకర్తల పేరుతో పోస్టర్లు వెలిశాయి. ప్రింట్ చేసిన పోస్టర్లను నేరుగా తెలుగుదేశం పార్టీ నేతలు ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలపై పేస్ట్ చేశారు. అచ్చెన్న ఫోటో కన్పించకుండా దువ్వాడ ఫోటోలు కనిపించేలా పోస్టర్లు పెట్టారు. ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీనివాస్ అభిమానులకి శ్రీరామ నవమి శుభాకాంక్షల పోస్టర్లను అతికించేందుకు తెదేపా ఫ్లెక్సీలు తప్పా మరెక్కాడ స్థలం దొరకలేదన్నట్లుగా వారు దుశ్చర్యలకి పాల్పడ్డారు. వైకాపా నేతలు వ్యవహరించిన తీరుపై తెలుగుతమ్ముళ్ళు మండిపడుతున్నారు. ఇటువంటి సంస్కృతికి వైకాపా కార్యకర్తలు తెగబడాన్ని వారు ఖండిస్తున్నారు. చేతనైతేసొంతంగా బోర్డులు ఏర్పాటు చేసుకుని వాటిపై వైకాపా నేతలు పోస్టర్లు అతికించుకోవాలని అంతేగాని ప్రతిపక్ష నాయకులు పెట్టిన ఫ్లెక్సీలపై పోస్టర్లు అతికించడం ఏంటని తెలుగుతమ్ముళ్ళ ధ్వజమెత్తారు. సాధారణ కార్యకర్తలెవ్వరికీ ఇటువంటి ఆలోచనలు రావని కేవలం వైకాపా కీలక నేతల ఆదేశాల మేరకే వారి అనుచరులు బరితెగించి ఉంటారని తెదేపా శ్రేణులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. రామరాజ్యం స్థాపనే లక్ష్యమని, ప్రతి ఇంటా సంతోషం నింపేలా సాగిన రాముడి పాలనే ఉత్తమ మార్గమని, నైతిక ప్రవర్తన ఎన్నటికీ ఆధర్వమంటూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి చెబుతూ వస్తుంటారు. జగనే తన దేవుడు అని చెప్పుకునే దువ్వాడ శ్రీనివాస్ అనుచరులు ఇలాంటి చేష్టలకు పాల్పడుతున్నారని స్థానికులు అంటున్నారు.టెక్కలిలో ఈ పోస్టర్ల వివాదం కలకలం రేపుతుంది. వైకాపా శ్రేణుల చర్యలను తెదేపా నేతలు ఖండిస్తుండగా దువ్వాడ వ్యతిరేక వర్గీయులు సైతం తప్పుపడుతున్నారు. టెక్కలిలో నెలకొన్న ఈ వివాదం దుమారం రేపుతుంది. టెక్కలి నియోజకవర్గంలో గెలుపు కోసం వైకాపా పడరాని పాట్లు పడుతుందని, కింజరాపు అచ్చెన్నను ఓడించేందుకు విశ్వ ప్రయత్నాలు చేస్తున్నారంటున్నారు. తెదేపా నాయకులు, కార్యకర్తలు కూడా వైకాపాకి ధీటుగా సమాధానం చెప్పేందుకు సిద్దమవుతున్నారు. టెక్కలిలో పాగా వేసేది నువ్వా నేనా అన్న రీతిలో వైకాపా, తెదేపాల మధ్య పోరు కొనసాతుండగా ఈ తరుణంలో అచ్చెన్న ఫ్లెక్సీలపై దువ్వాడ పోస్టర్లు అతికించిన తీరు స్థానికంగా కలకలం సృష్టించింది. ఈ తీరుపై తెలుగుతమ్ముళ్ళు మండిపడుతున్నారు.టెక్కలిలో తెదేపా రాష్ట్ర అధ్యక్షులు కింజరాపు అచ్చెన్నాయుడు జన్మదినోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలపై ప్రత్యర్థి పార్టీకి చెందిన వ్యక్తులు శ్రీరామ నవమి శుభాకాంక్షలు పేరుతో పోస్టర్లను అతికించారని వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని తెలుగుదేశం పార్టీ నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు టెక్కలి పోలీసులకు వారంతా కలిసి ఫిర్యాదు చేశారు. టెక్కలి ప్రధాన మార్గంలో పోలీస్ స్టేషన్ కి కూతవేటు దూరంలో ఇటువంటి కవ్వింపు చర్యలు చోటుచేసుకోవడం దురదృష్టకరమని వారు పేర్కొన్నారు.

# ఎమ్మెల్యేలతో భేటీ...

### ఎన్నికలపై సమీక్ష చేసే అవకాశం

విజయవాడ, మార్చి 31, (న్యూస్ పల్స్)వైసీపీ ఎమ్మెల్యేలు, పార్టీ నేతలతో సీఎం జగన్ కీలక సమావేశం నిర్వహిస్తున్నారు. ఏప్రిల్ 3వ తేదీన ఈ సమావేశం జరగనుంది. ఎమ్మెల్సీ ఎన్నికల ఫలితాల తర్వాత జరుగుతున్న సమావేశం కావడంతో పార్టీ నేతల్లో చర్చగా మారింది. 'జగనన్నే మా భవిష్యత్తు' క్యాంపెయిన్ పై కేడర్ కు దిశా నిర్దేశం చేయనున్నారు సీఎం. ఎమ్మెల్యేల పనితీరు, గడప గడపకు కార్యక్రమంపై సమీక్షించనున్నారు సీఎం. మంత్రి వర్గ మార్పులు పైనా చర్చ జరిగే అవకాశం ఉంది.పార్టీ నేతలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో సీఎం జగన్ కీలక సమావేశం నిర్వహించనున్నారు. వచ్చే సోమవారం మధ్యాహ్నం మూడు గంటలకు తాడేపల్లి క్యాంప్ కార్యాలయంలో ఈ భేటీ జరగనుంది. ఫిబ్రవరి 13న చివరిసారిగా ఎమ్మెల్యేలతో సీఎం జగన్ భేటీ అయ్యారు. ఆ తర్వాత పార్టీలో కీలక నిర్ణయాలు తీసుకున్నారు. అయితే ఏప్రిల్ లో జరిగే సమావేశం ద్వారా నేతల పనితీరుపై ఒక నిర్ణయానికి వస్తానని గతంలోనే సీఎం చెప్పారు. దీంతో ఈసారి సమావేశంలో ఎవరి భవిష్యత్ ఏంటనే దానిపై సీఎం ఓ క్లారిటీ ఇచ్చేస్తారంటున్నారు పార్టీ నేతలు..గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమంతో పాటు సచివాలయ కన్వీనర్లు, గృహసారథుల పనితీరుపైనా ఈ సమావేశంలో చర్చించే అవకాశం ఉందంటున్నారు పార్టీ నేతలు.ఇక ఈనెల 18 నుంచి 26 వరకూ జగనన్నే మా భవిష్యత్తు క్యాంపెయిన్ నిర్వహించాలని భావించారు. అయితే ఎమ్మెల్సీ ఎన్నికలతో ఆ కార్యక్రమం వాయిదా పడింది. దీంతో మళ్లీ వచ్చే నెల రెండో వారం నుంచి ఈ కార్యక్రమం ప్రారంభించనున్నారు. ఎలా నిర్వహించాలనే దానిపై కేడర్ కు సీఎం జగన్ దిశానిర్దేశం చేయనున్నారు. జగనన్నే మా భవిష్యత్తు క్యాంపెయిన్ ద్వారా గత ప్రభుత్వం కన్నా ఈ ప్రభుత్వం అందించిన పాలన, అభివృద్ధి, సంక్షేమాన్ని ప్రతి ఇంటికీ వివరించేలా ప్రభుత్వం ముందుకెళ్లనుంది. ఇప్పటికే సుమారు 8 వేల సచివాలయాల్లో గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించింది ప్రభుత్వం. ఇక మిగిలిన సచివాలయాల్లో కూడా త్వరితగతిన కార్యక్రమం పూర్తిచేయాలని సీఎం జగన్ సూచించనున్నారు.ఇటీవల జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికల ఫలితాల్లో అనుకోని పరిస్థితి ఎదురవ్వడంతో ఈసారి సమావేశం హాట్ హాట్ గా జరిగే అవకాశం కనిపిస్తుంది. ఇప్పటికే పనితీరు మార్చుకోని మంత్రులలో కొంతమందిని మార్చేస్తానని పలుమార్లు హెచ్చరించారు సీఎం జగన్. నివేదికల ఆధారంగా ఎలాంటి కీలక ప్రకటన చేస్తారని వైసీపీ నేతలు, ఎమ్మెల్యేలు, ఇన్ ఛార్జులు టెన్షన్ పడుతున్నారు. మొత్తానికి సోమవారం జరిగే సమావేశంలో కీలక ప్రకటనలు ఉంటాయంటున్నారు పార్టీ నేతలు. ఇటీవల జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికల్లో క్లీన్ స్వీప్ చేయాలనుకున్న వైసీపీ ప్రయత్నం ఫలించలేదు. మెజార్టీ స్థానాల్లో వైసీపీ గెలిచినా... పట్టభద్రుల ఎమ్మెల్సీల్లో మూడు స్థానాల్లో టీడీపీ విజయం సాధించింది. అలాగే ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ ఎన్నికల్లో క్రాస్ ఓటింగ్ జరగడంతో వైసీపీ అధిష్ఠానం సీరియస్ గా ఉంది. ఇప్పటికే క్రాస్ ఓటింగ్ కు పాల్పడిన నలుగురు ఎమ్మెల్యేలను పార్టీ నుంచి సస్పెండ్ చేసింది.

# ఎన్నికల టీమ్... రెడీ

విజయవాడ, మార్చి 31, (న్యూస్ పల్స్)మంత్రివర్గ విస్తరణకు ఏపీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ సిద్ధమయినట్లే కనిపిస్తుంది. ఇటీవల గవర్నర్‌ను కలసి కూడా అదే అంశంపై చర్చ జరిపినట్లు సమాచారం. ఎన్నికలు సమీపిస్తుండటంతో కొత్తవారికి అవకాశం ఇవ్వాలని, ప్రస్తుత మంత్రివర్గంలో కొందరిని తొలగించాలని జగన్ భావిస్తున్నట్లు విశ్వసనీయంగా తెలిసింది. ఎన్నికల టీంను పకడ్బందీగా ఏర్పాటు చేయడానికి జగన్ రెడీ అవుతున్నారని పార్టీ వర్గాల నుంచి అందుతున్న సమాచారం. ప్రస్తుతం ఉన్న మంత్రుల నుంచి కొందరికి ఉద్వాసన పలికి కొత్త వారికి అవకాశం కల్పించనున్నారు. ఇటీవల గ్రాడ్యుయేట్స్ ఎమ్మెల్సీ ఎన్నికలు, ఎమ్మెల్యే కోటా ఎన్నికల్లో జగన్ పార్టీ ఓటమి పాలు కావడంతో నలుగురు వైసీపీ ఎమ్మెల్యేలను కూడా పార్టీ నుంచి సస్పెండ్ చేసిన సంగతి తెలిసిందే. ఎన్నికలకు ఇలాంటి బలహీనమైన టీంతో వెళ్లడం కష్టమని భావించిన జగన్ విస్తరణవైపు మొగ్గు చూపుతున్నారు. మరో ముగ్గురు ఎమ్మెల్యేలు కొత్తగా మంత్రివర్గంలోకి తీసుకోవాలని జగన్ ప్రాథమికంగా నిర్ణయించినట్లు తెలిసింది. ఈ మేరకు కసరత్తులు కూడా ప్రారంభమయ్యాయి. సామాజికవర్గాల సమీకరణ కాకుండా పనితీరు ఆధారంగానే ఈసారి మంత్రివర్గంలో ఎంపికలు ఉంటాయని చెబుతున్నారు. మంత్రివర్గంలోకి మరోసారి కొడాలి నానిని తీసుకునే అవకాశాలు కనిపిస్తున్నాయి. కమ్మ సామాజికవర్గం నుంచి ప్రస్తుత మంత్రివర్గంలో ప్రాతినిధ్యం లేకపోవడంతో పాటు బలమైన గొంతు అవసరమని భావిస్తున్నారు. అందుకే కొడాలి నానికి మరోసారి అవకాశం కల్పించాలని నిర్ణయించారు. అలాగే కడప జిల్లా నుంచి అంజాద్ భాషాను తప్పించి ఆయన స్థానంలో గుంటూరు జిల్లా నుంచి ముస్తాఫాకు అవకాశం కల్పిస్తారంటున్నారు. కడప నుంచి రాయచోటి ఎమ్మెల్యే శ్రీకాంత్ రెడ్డికి మంత్రివర్గంలో ఈసారి చోటు కల్పిస్తారన్న ప్రచారం ఊపందుకుంది. తొలి నుంచి నమ్ముకుని ఉన్న గడికోట శ్రీకాంత్ రెడ్డిని కేబినెట్‌లోకి తీసుకోవాలని నిర్ణయించారు. వీరితో పాటు నెల్లూరు జిల్లా నుంచి కోవూరు ఎమ్మెల్యే ప్రసన్నకుమార్ రెడ్డి, ప్రకాశం జిల్లా నుంచి బాలినేని శ్రీనివాసరెడ్డికి కూడా అవకాశం ఇవ్వనున్నారని తెలుస్తోంది. జనంలోకి వెళ్లాలంటే కేబినెట్ బలంగా ఉండాలని జగన్ భావించడవే ఈ మంత్రివర్గ విస్తరణకు కారణమంటున్నారు. అసంతృప్తి ఉన్న వారితో పాటు, తనతో దీర్ఘకాలం అంటిపెట్టుకున్న వారికి ఈ దఫా మంత్రిపదవులు లభించే అవకాశముందని చెబుతున్నారు. అయితే తక్కువ సంఖ్యలోనే మార్పులుంటాయని, రాజ్‌భవన్‌లోనే పరిమితంగా మంత్రులు ప్రమాణస్వీకారం చేస్తారని తెలుస్తోంది. రెండు మూడు రోజుల్లో దీనిపై క్లారిటీ రానుంది. అన్నీ కుదిరితే రెండు రోజుల్లోనే ప్రమాణస్వీకారం కార్యక్రమం జరిగే అవకాశముందని చెబుతున్నారు.

## ఆంధ్రప్రదేశ్ కు అమరావతే రాజధాని...

### రైతు ఉద్యమానికి 1200 రోజులు...

### సిపిఐ విజయవాడ నగర్ సమితి సంఘీభావం

విజయవాడ విజయవాడ సిపిఐ నగర కార్యదర్శి జి కోటేశ్వరరావు ఆధ్వర్యంలో హనుమాన్ పేట దాసరి భవన్ వద్దనుండి స్కూటర్లతో ర్యాలీ నిర్వహించి అమరావతి రైతు దీక్ష వరకు చేరుకున్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యురాలు అక్కినేని వనజ, నగర సహాయ కార్యదర్శులు లంక దుర్గారావు, నక్కా వీరభద్ర రావు, కార్యదర్శి వర్గ సభ్యులు తాడి పైడియ్య, పంచదార్ల దుర్గంబ, మూలి సాంబశివరావు తదితరులు పాల్గొన్నారు.

## పొత్తులపై పార్టీ శ్రేణులకు జనసేన నోట్

గుంటూరు, మార్చి 31, (న్యూస్ పల్స్)ఆంధ్రప్రదేశ్‌లో ప్రభుత్వ వ్యతిరేక ఓటును చీలనివ్వకూడదనే నిర్ణయానికి జనసేన కట్టుబడి ఉందని పార్టీ నేతలకు పవన్ కళ్యాణ్ స్పష్టం చేశారు. ఈ విషయంలో ఇప్పటికే తన వైఖరిని స్పష్టం చేసిన పవన్ కళ్యాణ్ రాబోయే శాసనసభ, లోక్‌సభ ఎన్నికల విషయంలో జనసేన వ్యూహాలు స్పష్టంగా ఉన్నాయని, వైఎస్సార్సీపీ మైండ్‌గేమ్ ఆడుతోందని, దానికి ఎవరూ లొంగవద్దనిపార్టీ నాయకులకు దిశానిర్దేశం చేశారు.ఎన్నికల పొత్తులపై పార్టీల మధ్య రకరకాల ప్రకటనలు వెలువడుతున్న నేపథ్యంలో కొద్దిమంది జనసేన నాయకులకు పవన్ కళ్యాణ్ తన మనసులో మాటను వివరించినట్లు తెలిసింది. పవన్‌కల్యాణ్ వ్యక్తిగత రాజకీయ కార్యదర్శి హరిప్రసాద్ పార్టీశ్రేణులకు అంతర్గతంగా దీనిపై ఒక నోట్ పంపారు. ఎన్నికల వ్యూహాలు, పొత్తులపై పార్టీశ్రేణులు అనవసర ఆందోళన చెందవద్దని అందులో పేర్కొన్నారు.రాష్ట్ర భవిష్యత్తు, పార్టీ యువత భవిష్యత్తును దృష్టిలో ఉంచుకునే పార్టీ అధినేత పవన్‌కల్యాణ్ వైకాపా వ్యతిరేక ఓటును చీలనివ్వబోనని ప్రకటించారని, పవన్ ఈ ప్రకటన చేసినప్పటి నుంచి వైసీపీ మైండ్‌గేమ్ ఆడుతోందని జనసేన పార్టీ తమ శ్రేణులను అప్రమత్తం చేసింది. ప్రతిపక్ష నాయకుల పేర్లతో, జనసేన నాయకుల పేర్లతో పొత్తులపై మాట్లాడారన్నట్లుగా తప్పుడు ప్రకటనలను సామాజిక మాధ్యమాల్లో ప్రచారం చేస్తూ గందరగోళం సృష్టించడమే ఈ క్రీడలో భాగంగా వ్యవహరిస్తున్నారని తెలియచేశారు. జనసేన నాయకులు, కార్యకర్తలు, వీరమహిళలు ఈ విషయంలో గందరగోళానికి, భావోద్వేగాలకు లోనుకావద్దని సూచించారు. రానున్న ఎన్నికల్లో అనుసరించే వ్యూహాలను పార్టీ నాయకులకు పవన్‌కల్యాణ్ పారదర్శకంగా తెలియజేస్తారన్నారు.టీడీపీతో పొత్తు విషయంలో ఇటీవలి కాలంలో సోషల్ మీడియాలో పలు పోస్టులు వైరల్‌గా మారాయి. మాజీ మంత్రి హరిరామ జోగయ్య ఒంటరిగానే జనసేన పోటీ చేస్తుందని చేసిన కామెంట్లు కలకలం రేపాయి. వేర్వేరు సందర్భాల్లో నాయకులు చేసిన ప్రకటనల్లో సంచలన విషయాలను మాత్రమే ట్రోల్ చేయడం ద్వారా పార్టీ వర్గాలు గందరగోళానికి గురై ఇతర పార్టీలతో ఘర్షణకు దిగే పరిస్థితి ఏర్పడుతున్నట్లు గుర్తించారు.

## జీతాల కోసం ఉద్యోగుల ఆందోళన

విజయవాడ, మార్చి 31, ఏపీలో సవరించిన పీఆర్సీ మేరకు వేతనాలను పెంచకుండా ఉద్యోగులను ప్రభుత్వం వేధిస్తోందని ఏపీజేఏసీ అమరావతి నాయకులు ఆరోపించారు. 11వ పీఆర్సీ కమిషనర్ పెంచిన స్కేల్స్ ఆఫ్ గ్రేడ్ అమలు చేయకపోవడం వల్ల జిల్లాలోని అన్ని డిపార్ట్మెంట్లలో పనిచేసే జూనియర్, సీనియర్ అసిస్టెంట్, సూపరింటెండెంట్ మరియు తత్సమానమైన ఉద్యోగులందరికీ తీవ్రమైన అన్యాయం జరుగుతుందని ఉద్యోగ సంఘాలు ఆరోపిస్తున్నాయి.ఆంధ్రప్రదేశ్‌లో ప్రభుత్వ ఉద్యోగుల పేరివిజన్ కు సంబంధించి 11వ పీఆర్సీ కమిషన్ నివేదికలో సిఫార్సులను ప్రభుత్వం అమలు చేయకపోవడంతో జిల్లాలో పనిచేస్తున్న జూనియర్ అసిస్టెంట్లు, సీనియర్ అసిస్టెంట్లు, సూపరింటెండెంట్లకు ఆర్థికనష్టం జరుగుతుందని చెబుతున్నారు. 2018 తర్వాత చేరిన ఉద్యోగులకు తీవ్ర ఆర్థిక నష్టం జరుగుతుందని, ఉద్యోగులకు అన్యాయం జరిగి నాలుగేళ్లు అవుతున్నా, వాటిని సంబంధిత శాఖలకు చెందిన అధికారులు అమలు చేయనప్పుడు, ఉద్యోగులు పడుతున్న ఇబ్బందుల దృష్ట్యా వాటిని అమలు చేయించాల్సిన బాధ్యత ప్రభుత్వానికి లేదా అని ప్రశ్నిస్తున్నారు.పీఆర్సీ అమలులో జరుగుతున్న జాప్యానికి నిరసనగా ఏప్రిల్ 17 నుంచి నిరవధిక సమ్మెకు దిగాలని రాష్ట్ర విద్యుత్ ఉద్యోగ సంఘాల ఐకాస నిర్ణయించింది.ఈ మేరకు విద్యుత్ సంస్థల యాజమాన్యాలకు సమ్మె నోటీసు ఇవ్వాలని ఇంజినీర్స్ భవన్‌లో నిర్వహించిన ఐకాస సమావేశంలో తీర్మానించారు.విద్యుత్ ఉద్యోగులకు వేతన సవరణ ఒప్పందంపై బుధవారం మధ్యాహ్నం అన్ని సంఘాల నేతలతో విద్యుత్ సంస్థల సీఎండీలు దేవులపల్లి ప్రభాకరరావు, రఘుమారెడ్డి చర్చలు జరిపారు. విద్యుత్ సంస్థలు ఇప్పటికే ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నందున వేతనాలను 6 శాతం మాత్రమే పెంచగలమని సీఎండీలు స్పష్టం చేశారు. వేతన సవరణపై నియమించిన కమిటీ 5 శాతం పెంపును మాత్రమే సిఫార్సు చేసినట్లు తెలిపారు.తాము కోరినట్లుగా 30 శాతం పెంచాల్సిందేనని ఐకాస నేతలు డిమాండ్ చేశారు. 6 శాతానికి మించి పెంచలేమని యాజమాన్యాలు స్పష్టం చేయడంతో చర్చలు విఫలమయ్యాయి. అనంతరం ఐకాస నేతలు సమావేశమై తదుపరి కార్యక్రమాలపై చర్చించారు. సమ్మె నోటీసును సీఎండీలకు అందజేస్తామని ఐకాస ఛైర్మన్ సాయిబాబు, కన్వీనర్ రత్నాకర్‌రావు, నేతలు శ్రీధర్, బీసీరెడ్డి, సదానందం తదితరులు తెలిపారు. గత ఏడాది ఏప్రిల్ ఒకటి నుంచి వేతన సవరణ చేయాల్సి ఉందని, ఏడాది పాటు ఓపిక పట్టామని, ఇక సమ్మెకు దిగాలని నిర్ణయించినట్లు చెప్పారు.

## అంతా మంచే జరిగింది...

విజయవాడ, మార్చి 31, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ ఎన్నికలతో ఎన్నో పాఠాలు నేర్చుకుంది. ఇవి సార్వత్రిక ఎన్నికలకు ఉపయోగపడుతుంది. రాష్ట్రంలో మూడు గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటమితో పాటు ఎమ్మెల్యే కోటా కింద జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికల్లోనూ చేదు అనుభవాన్ని చవి చూసింది. నలుగురు వైసీపీ ఎమ్మెల్యేలు క్రాస్ ఓటింగ్‌కు పాల్పడటంతో వైసీపీ ఎమ్మెల్సీ అభ్యర్థి కోలా గురువులు ఓటమి పాలయ్యారు. ఫలితంగా టీడీపీ అభ్యర్థి పంచుమర్తి అనూరాధ విజయం సాధించారు. ఓటమి రోజున కొంత బాధపడినప్పటికీ తర్వత అది మన మంచికేననంటూ నేతలు సర్ది చెప్పుకుంటున్నారు. హైకమాండ్ ఆలోచనల్లో మార్పు రావడం ఖాయమన్న వాదన ఎమ్మెల్యేల్లో వినిపిస్తుంది ఓటమితో గతంలో ఎన్నో రాజకీయ పార్టీలు తమ తప్పులు తెలుసుకున్నాయి. సాధారణ ఎన్నికలకు సమాయత్తమయి గెలిచిన సందర్భాలూ లేకపోలేదు. 2004లో వైఎస్ నేతృత్వంలోని కాంగ్రెస్ పార్టీ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో గెలిచినా ఆ తర్వాత స్థానిక సంస్థల ఎన్నికల్లో దారుణ ఓటమి చవి చూసింది. ఆ ఓటమి 2009లో తిరిగి గెలవడానికి ఉపయోగపడిందని ఉదహరిస్తున్నారు. ఇక ఎమ్మెల్యేలతో జగన్ కూడా నిత్యం నేరుగా సమావేశమై క్షేత్రస్థాయిలో సమస్యలను తెలుసుకుంటారని పార్టీ నేతలు ఆశిస్తున్నారు. ఇక ఏడాది మాత్రమే ఎన్నికలకు సమయం ఉండటంతో జగన్‌లో మార్పును కోరుకుంటున్నారు. మరోవైపు మూడు గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ, ఒక ఎమ్మెల్యే కోటా కింద ఎమ్మెల్సీ గెలవడంతో టీడీపీ నేతలు 2024లో ఇక అధికారం తమదేనన్న ధీమాలో ఉన్నారు. అయితే ఎమ్మెల్సీ ఎన్నికల్లో చంద్రబాబు అనుసరించిన తీరు మాత్రం విమర్శలకు గురైంది. సాధారణ ప్రజల్లోనూ చర్చనీయాంశమైంది. నలుగురు ఎమ్మెల్యేలను చంద్రబాబు కొనుగోలు చేశారంటూ వైసీపీ చేసిన ప్రచారం గ్రౌండ్ లెవెల్లో బలంగా వెళుతుంది. పేద నుంచి చదువుకున్న వారు కూడా చంద్రబాబును సమర్థించడం లేదు. పైగా చంద్రబాబుకు ఇది తొలి నుంచి అలవాటేనంటూ సోషల్ మీడియాలో కూడా నెటిజన్లు ఫైర్ అవుతుండటం టీడీపీకి సాధారణ ఎన్నికల్లో నష్టం చేకూరుస్తుందంటున్నారు. మరోవైపు జనసేన అధినేత పవన్ కల్యాణ్ కూడా ఎమ్మెల్సీ గెలుపుపై స్పందించలేదు. గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల ఫలితాలపై స్పందించిన జనసేనాని ఎమ్మెల్యే కోటా ఎన్నికల్లో జరిగిన తంతుపై మాత్రం మౌనంగానే ఉన్నారు. పవన్‌కు కూడా చంద్రబాబు చేసింది నచ్చకపోవడం వల్లనే సైలెంట్‌గా ఉన్నారంటున్నారు. అది పొత్తు వద్దనుకునేంత కాకపోయినా చంద్రబాబుతో జాగ్రత్తగా ఉండాలన్న హెచ్చరిక మరోసారి పవన్‌ను టచ్ చేసి ఉంటుందని చెబుతున్నారు. ఇక టీడీపీ నేతలు కూడా జబ్బలు చరుస్తూ ఒంటరిగా పోటీ చేసినా గెలుస్తామని రంకెలు వేస్తుండటాన్ని జనసేన నేతలు గమనిస్తున్నారు. అయితే ఓటమి పాలయినా తమకు వచ్చే నష్టం ప్రత్యేకంగా ఏమీ లేదని, వచ్చే ఎన్నికలలో టీడీపీ ఓటమి పాలయితే ఇక భూస్థాపితమేనని హెచ్చరిస్తున్నారు.

# మంత్రి వర్సెస్ మాజీ మంత్రి

విశాఖపట్టణం, మార్చి 31, గుడివాడ అమర్నాథ్. ఏపీ మంత్రి. దాడి వీరభద్రరావు? మాజీ మంత్రి. ఇద్దరూ అధికారపార్టీలో ఉన్నారు. ఇద్దరి పొలిటికల్ కేంద్రం అనకాపల్లి. అమన్నాథ్‌కు, దాడికి అస్సలు పొసగడం లేదనేది పార్టీలో అందరికి తెలుసు. ఎవరి శిబిరం వాళ్లదే. అక్కడ వాలిన కాకి ఇక్కడ వాలదు. మొదట్లో ఇద్దరూ కలిసినట్టు ఉన్నా.. తర్వాత గ్యాప్ వచ్చింది. పచ్చగడ్డి వేస్తే భగ్గుమంటోంది. స్వపక్షంలోనే విపక్షంగా ఉంటున్నారు ఈ ఇద్దరు నాయకులు. వచ్చే ఎన్నికల్లో అనకాపల్లి టికెట్ గవర సామాజికవర్గానికి ఇస్తారనే ప్రచారంతో దాడి యాక్టివేట్ అవుతున్నారు. ఇటీవల జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికల్లోనే ఎక్కడో ఒకచోట అకామిడేట్ చేస్తారని ఆశించారు. కానీ.. అధిష్ఠానం అనకాపల్లి నేతలవైపు చూసినట్టు లేదు. అనకాపల్లిలో అమర్నాథ్ పోటీ చేస్తారో లేదోకానీ.. ఇక్కడ మాత్రం వర్గ రాజకీయం మాత్రం సెగలు కక్కుతోంది. తాజాగా అనకాపల్లి నూకాంబిక అమ్మవారి జాతర వేదికగా జరిగిన పరిణామాలు ఒకరినొకరు చెక్ పెట్టుకునే దిశగా వెళ్లాయి.ఈ నెల 21న అమ్మవారి దర్శనానికి రావాలని మంత్రి అమర్నాథ్‌ను ఆహ్వానించారు ఆలయ నిర్వాహకులు. కొత్త అమావాస్య కావడంతో భక్తుల రద్దీతో గుడి కిటకిటలాడింది. అదేరోజు సాయంత్రం ఆలయానికి వెళ్లారు మంత్రి. ప్రొటోకాల్ ప్రకారం అమర్నాథ్‌కు స్వాగతం పలికారు ఆలయ అధికారులు. అయితే దర్శనానికి మాత్రం గంటపాటు వెయిట్ చేయించారు. ఆలయ శుద్ధి.. నైవేద్యం పేరుతో మంత్రిని ఆపేయడంతో అమర్నాథ్ కూడా లైట్ తీసుకున్నారట. అయితే కొద్ది రోజులు గడిచాక.. అసలు విషయం తెలుసుకుని మంత్రి ఫైర్ అయ్యారట. ఇప్పుడు దాని చుట్టూనే చర్చ జరుగుతోంది. ఆలయ ఈవోగా ఉన్న చంద్రశేఖర్.. దాదాపు ఆరు నెలల క్రితం ఇక్కడికి వచ్చారు. అప్పటి నుంచి ఆలయంలో దాడి వీరభద్రరావు ప్రాధాన్యం పెరిగిందని టాక్. దర్శనాలు.. ఆలయ ఆచార వ్యవహారాల్లో దాడి సూచనలు కీలకంగా మారినట్టు మంత్రికి తెలియడం.. తాజాగా తనను దర్శనానికి పిలిచి వెయిట్ చేయించడం వెనుక కుట్ర ఉండొచ్చని సందేహించారు అమర్నాథ్.జరిగిన ఘటనపై దేవాదాయ మంత్రికి ఫిర్యాదు చేశారు అమర్నాథ్. ఆ తర్వాత ఈవో చంద్రశేఖర్ ఏజెన్సీకి బదిలీ అయ్యారు. విమర్శలు రాకుండా.. మరో ఇద్దరు అధికారుల బాధ్యతల్లోనూ మార్పులు చేశారని సమాచారం. దీంతో దాడితో అమర్నాథ్‌కు జరుగుతున్న రాజకీయ యుద్ధం డైరెక్ట్ వార్‌గా మారిందని అభిప్రాయ పడుతున్నారు. త్వరలో వివిధ ఆలయాలకు ట్రస్ట్ బోర్డుల నియామకం జరగనుంది. నూకాంబిక ఆలయంలో పరిస్థితులను కారణంగా చూపించి వచ్చే పదవుల్లో దాడి వర్గానికి ఎటువంటి అవకాశం కల్పించరాదనే డిమాండ్ మంత్రి దగ్గరకు వచ్చిందని సమాచారం. ఆ ప్రతిపాదనకు అమర్నాథ్ స్పందించకపోయినా రాజకీయాలు మాత్రం వేడెక్కడం ఖాయంగానే కనిపిస్తోంది. కీలెరిగి వాతపెట్టినట్టు ఉండాలంటే ప్రస్తుతం ఆలయం ఈవో బదిలీపై చర్చ జరగాలని కోరుకుంటోంది అమర్నాథ్ వర్గం. తద్వార అనకాపల్లిలో దాడి వర్గానికి సహకరిస్తే రియాక్షన్ ఎంత సీరియస్‌గా ఉంటుందో చెప్పడానికి నూకాంబిక ఆలయం ఎపిసోడ్‌ను ఎగ్జాంపుల్‌గా తీసుకోవాలని మంత్రి శిబిరం హెచ్చరిస్తున్నట్టు తెలుస్తోంది.

# మద్యం, విలాసాం, కొడుకు చంపేసిన తల్లి

నిజామాబాద్, మార్చి 31, (న్యూస్ పల్స్)ఆమెకు ఇప్పటికే మద్యం తాగే అలవాటు ఉంది. ఇది చాలదన్నట్లు విలాసవంతమైన జీవితానికి అలవాటు పడింది. తన ఆనందాల కోసం ఏమైనా చేసేది. అయితే తన సంతోషాలకు కుమారుడు అడ్డొస్తున్నాడని ఎనిమిదేళ్ల కుమారుడి గొంతునులిమి హత్య చేసింది. ఆపై కెనాల్ లో పడేసింది. మద్యం మత్తులో ఉన్న ఆమె అదే కెనాల్ వద్ద తెల్లారేదాకా కూర్చింది. చివరకు పోలీసులకు చిక్కి ఊచలు లెక్కబెడుతోంది. నిజామాబాద్ జిల్లా మాక్లూర్ మండలం దాస్ నగర్ లో దారుణం చోటు చేసుకుంది. జిల్లా కేంద్రంలోని నాగారం సమీపంలో గల సంతోషన్ నగర్ కాలనీలో లావణ్య, భరత్ అనే దంపతులు నివాసం ఉండేవాళ్లు. అయితే వీరికి రోహిత్ అనే ఎనిమిదేళ్ల కుమారుడు ఉన్నాడు. లావణ్య మద్యానికి బానిస కావడంతో పాటు విలాసవంతమైన జీవితానికి అలవాటు పడింది. ఈ క్రమంలోనే మంగళవారం సాయంత్రం లావణ్య కుమారుడిని తీసుకొని ఇంటి నుంచి బయలుదేరింది. తన విలాసాలకు అడ్డు వస్తున్నాడని భావించిన తల్లి.. మద్యం మత్తులో రోహిత్ గొంతు నులిమి చంపేసింది. ఆపై నిజాంసాగర్ కెనాల్ లో పడేసింది. అప్పటికీ ఆమెకు మత్తు దిగకపోయేసరికి రాత్రంతా అదే కెనాల్ వద్ద ఉండిపోయింది.అయితే లావణ్య కెనాల్ వద్ద ఉండటాన్ని గమనించిన స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. హుటాహుటిన రంగంలోకి దిగిన పోలీసులు.. లావణ్యన ఆరా తీయగా భర్త గురించి చెప్పింది. దీంతో పోలీసులు ఆమె భర్తకు సమాచారం అందించారు. వెంటనే భరత్ పీఎస్ కు వచ్చాడు. బాబు ఏడని లావణ్యను ప్రశ్నించగా.. పొంతనలేని సమాధానాలు చెప్పింది. ఈక్రమంలోనే భార్యే ఏదైనా చేసి ఉంటుందని భరత్.. పోలీసులకు ఫిర్యాదు చేశాడు. కేసు నమోదు చేసుకొని వాచరణ చేపట్టిన పోలీసులకు విస్తుపోయే నిజం తెలిసింది. తన సరదాలకు అడ్డొస్తున్నాడని కుమారుడు రోహిత్ ను తానే చంపినట్లు తెలిపింది. దీంతో కెనాల్ లో వెతకగ్గా.. బాలుడి మృతదేహం లభ్యం అయింది. పోస్టుమార్టం నిమిత్తం రోహిత్ మృతదేహాన్ని స్థానిక ప్రభుత్వాసుపత్రికి తరలించారు. అయితే లావణ్య ఒక్కతే బాలుడని చంపిందా, మరెవరైనా సాయం చేశారా అనే కోణంలో పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. సంగారెడ్డి జిల్లా ఝరాసంగం మండలం బర్ధిపూర్ గ్రామానికి చెందిన చంద్రప్ప, రత్నం అన్నదమ్ములు. వీరికి తాతల నుంచి వచ్చిన వ్యవసాయ భూమి ఉంది. అయితే వీరిద్దరి మధ్య గత కొన్నేళ్లుగా భూవివాదం నడుస్తోంది. ఈక్రమంలోనే రత్నం కుమారుడు రాకేశ్ పెద్ద నాన్నపై విపరీతమైన కోపం పెంచుకున్నాడు. ఆయనను అడ్డుతొలగించుకుంటే భూమి అంతా తమకే దక్కుతుందని.. ఎలాంటి సమస్య ఉండదని భావించాడు. వెంటనే ఇందుకోసం ఓ ప్లాన్ వేశాడు. ముందుగా వెళ్లి చంద్రప్ప వచ్చే రోడ్డులో మాటు వేశాడు. మంగళవారం మధ్యాహ్నం రోజు మాదిరిగా వ్యవసాయ పొలానికి వెళ్లి చంద్రప్ప తరిగి వస్తుండగా... బర్ధిపూర్ శివారులోని కుప్పానగర్ -ఎల్గొయి రోడ్డు మధ్యలో మాటేసి ఉన్న రత్నం కుమారుడు రాకేశ్.. కత్తితో దాడి చేశాడు. పెద్ద నాన్న అని కూడా చూడకుండా నరికి నరికి చంపాడు. ఆపై తల, మొండెం వేరు చేశాడు. తలను ఝరాసంగం శివారులో రోడ్డు పక్కన, మొండెంను మరోచోట విసిరేశాడు. అనంతరం నిందితుడు రాకేశ్ యే నేరుగా వెళ్లి పోలీసులకు లొంగిపోయినట్లు సమాచారం. ఈ మేరకు ఘటనా స్థలానికి చేరుకున్న ఝరాసంగం, హద్నూర్ ఎస్సైలు రాజేందర్ రెడ్డి, వినయ్ కుమార్ దర్యాప్తు చేపట్టారు. హత్య జరిగిన స్థలంలో మృతుడి మోటార్ సైకిల్, వాటర్ బాటిల్, సెల్ ఫోన్ ను స్వాధీనం చేసుకున్నారు. భూవివాదంతోనే రత్నం కుమారుడు పెద్దనాన్న చంద్రప్పను హత్య చేశాడని జహీరాబాద్ రూరల్ సీఐ నోముల వెంకటేష్ తెలిపారు. ప్రస్తుతం పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

# కదం తొక్కిన గిరిజనం

### మన్యం బంద్ విజయవంతం

అల్లూరి సీతారామరాజు బోయ వాల్మీకి బెంతు ఒరియా కులాలను ఎస్టీ జాబితాలో రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి మార్చి 24న అసెంబ్లీ సాక్షిగా తీర్మానం చేయడంపై అరకులోయ మండల కేంద్రంలోని గిరిజన జేఏసీ ఆధ్వర్యంలో అఖిలపక్షం నాయకులు,గిరిజన,విద్యార్థి,ఉద్యోగ,సంఘాలు, వ్యాపార పెద్ద ఎత్తున తరలి వచ్చి సంపూర్ణ బంద్ నిర్వహించారు విద్య సంస్థలు వాణిజ్య సముదాయాలు ప్రభుత్వ కార్యాలయాలు మూత పడ్డాయి అనంతరం వినుత్న అర్థ నగ్న ప్రదర్శన నిరసనలతో ప్రభుత్వనికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు ఈ సందర్భంగా అఖిలపక్షం నాయకులు సివేరి దొన్ను దొర,పాంగి రాజారావు,కిల్లో సురేంద్ర,చట్టు మోహన్,మాదల శ్రీరాములు పొద్దు బాలాదేవ్ కోడ సింహాద్రి నోగెలి చంద్రకళ శాంతికుమారి వారు మాట్లాడుతూ బోయ వాల్మీకి బెంతు ఒరియా కులాలను ఎస్టీ జాబితాలో చేర్పించే ప్రక్రియను ప్రభుత్వం మానుకోవాలని ఆ తీర్మనాన్ని ఉపసంహరించుకోవాలని లేకపోతే దశల వారీగా ఉద్యమాలు ఉధృతం చేస్తామని తెలిపారు గిరిజన ఓట్లతో గెలిచిన ఏడుగురు గిరిజన ఎమ్మెల్యేలు అసెంబ్లీ సాక్షిగా రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి తీర్మానం చేయడంపై కనీసం నోరు మెదపకపోవడం దుర్మార్గమని అన్నారు ఎమ్మెల్యేలు వైఖరితో ఆదివాసులకు తీవ్రంగా అన్యాయం జరుగుతుందని బోయ వాల్మీకి బెంతు ఒరియా కులాలను ఎస్టీ జాబితాలో చేర్పిస్తే నిజమైన ఆదివాసులు విద్య, ఉద్యోగ ,ఉపాధి,రాజకీయ రంగాలలో అవకాశాలు కోల్పోతారని అన్నారు స్థానిక గిరిజనులకు వెన్నెముక గా ఉండే జీవో నెంబర్ 3 రిజర్వేషన్ కు చట్టబద్ధత కల్పించి నూటికి నూరుశాతం గిరిజనులకు మాత్రమే ఉద్యోగ అవకాశాలు పొందేలా జీవో నెంబర్ 3 పటిష్టంగా అమలు చేయాలని స్పెషల్ డిఎస్సి నోటిఫికేషన్ జారీ చేసి ఉద్యోగ అవకాశాలు కల్పించాలని అన్నారు నాన్ షెడ్యూల్ లో ఉన్న గిరిజన గ్రామాలకు ఐదవ షెడ్యూల్ ఏరియాలో చేర్చాలని ఏజెన్సీలో హైడ్రో పవర్ ప్రాజెక్టు అనుమతులు వెంటనే రద్దు చేసి ప్రభుత్వ చిత్తశుద్ధిని నిరూపించుకోవాలని డిమాండ్ చేశారు జీవో నెంబర్ 3 రిజర్వేషన్ కు చట్టబద్ధత పై కేంద్ర ప్రభుత్వాల నిర్లక్ష్యం తగదని ఏజెన్సీ ప్రాంతంలో ఉద్యోగ ఉపాధి నియామకాలు జీవో నెంబర్ 3 ప్రకారం ఉద్యోగ అవకాశాలు నూటికి నూరు శాతం గిరిజనులకే చెందుతాయని అయితే అన్ని ఉన్నత స్థాయి లో ఉన్నా బోయ, వాల్మీకి బెంతు ఒరియా కులాలను ఎస్టీ జాబితాలో చేర్చడం పై గిరిజనులు వందకు వంద శాతం ఉద్యోగ అవకాశాలు కోల్పోతారని స్పష్టం చేశారు గిరిజన ఓట్లతో గెలిపించి గిరిజన

ఎమ్మెల్యేలను అసెంబ్లీ కు పంపిస్తే రాష్ట్ర ముఖ్యమంత్రి మాత్రం గిరిజనులకు తీరని ద్రోహం చేస్తున్నారని మండిపడ్డారు గిరిజన ఎమ్మెల్యేలు ఒక ఎంపీ తక్షణమే రాజీనామా చేసి ప్రజల పక్షాన పోరాడాలన్నారు బోయ వాల్మీకి బెంతు ఒరియా కులాలను ఎస్టీ జాబితాలో చేర్పిస్తే చూస్తూ ఊరుకోబోమని తేల్చి చెప్పారు గిరిజన సలహా మండలిలో చర్చించకుండా ఏకపక్షంగా అసెంబ్లీలో ముఖ్యమంత్రి తీర్మానం ఎలా చేశారని మండిపడ్డారు బోయ వాల్మీకి బెంతు ఒరియా కులాలను ఎస్టీ జాబితాలో చేర్చడం పై ఆ తీర్మానాన్ని గిరిజన ఎమ్మెల్యేలు,వ్యతిరేకించి రాష్ట్ర ప్రభుత్వానికి గవర్నర్ కు సిఫార్సు చేసి నిజమైన గిరిజనులు గా మిగులుతా రా లేదా గిరిజన ద్రోహులుగా మిగులుతారని ధ్వజమెత్తారు నాన్ షెడ్యూల్ ఏరియాలో ఉన్న గిరిజన గ్రామాలకు ఐదవ షెడ్యూల్ ఏరియాలో చేర్పించాలని అర్హత లేని గిరిజనేతరులకు ఎస్టీ జాబితాలో ఎలా చేరుస్తారని ప్రశ్నించారు ఏజెన్సీలో ఉన్న ఏ ఆదివాసి తెగల తో బోయ వాల్మీకి బెంతు ఒరియా కులాలకు ఎటువంటి సంబంధం లేదని ఒక ఇంటి పేరు ఉన్నంత మాత్రాన అందరూ ఎస్టీలు కారని రాబోయే ఎన్నికల్లో రాష్ట్ర ప్రభుత్వనికి సరైన గుణపాఠం చెప్పక తప్పదని స్పష్టం చేశారు గిరిజన చట్టాలు, హక్కుల జోలికొస్తే ఖబడ్దార్ అంటూ ప్రభుత్వాన్ని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ రేగం మత్యలింగం పెదలబుడు మేజర్ సర్పంచ్ పెట్టెలి దాసుబాబు ఉపేంద్ర సుస్మిత ఎంపిటిసిలు దూరియా ఆనంద్ కుమార్ మాజీ వైస్ ఎంపిపి పొద్దు అమ్మన్న సాయిరం మాజీ ఎంపిటిసి సమర్ది భాస్కరరావు మాజీ సర్పంచ్ హరిబారికి అప్పలరాజు నోగెలి అప్పన గిరిజన సంఘం మండల కార్యదర్శి కె.రామారావు ఉమామహేశ్వరరావు గిరిజనులు ఉద్యోగులు వ్యాపారులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

# మన్యంలోకొనసాగుతున్న బంద్

ఏలూరు, మార్చి 31, (న్యూస్ పల్స్)గిరిజనేతరులైన బోయవాల్మీకులను ఎస్టీ జాబితాలో చేర్చద్దంటూ ఏపీ గిరిజన సంఘం అల్లూరి జిల్లాలోని మన్యం బంద్ క పిలుపునిచ్చింది. ఈ బంద్ కు ప్రతిపక్ష, వామపక్ష నేతలు నేతలు మద్దతిచ్చారు. ఈ క్రమంలోనే ఆర్టీసీ బస్సులను ఎక్కడికక్కడ నిలిపేశారు. మరోవైపు దుకాణాలు, వ్యాపార సముదాయాలను స్వచ్ఛంధంగా మూసేశారు. గిరిజనులు చేపట్టిన ఈ బంద్ కు సీఐటీయూ మద్దతు ఇచ్చింది. పాలకొండ మండలం సింగన్న వలస కూడలి వద్ద ఆంధ్ర ప్రదేశ్ గిరిజన సంఘం అధ్వర్యంలో నిరసనలు చేపట్టారు. నాన్ షెడ్యూల్ గ్రామాలను 5వ షెడ్యూల్లో చేర్చాలంటూ డిమాండ్ చేస్తున్నారు. హైడ్రో పవర్ ప్రాజెక్ట్ అనుమతులు రద్దు చేయాలని అని నినాదాలు చేశారు. ఈ క్రమంలోనే మల్లన్నగుడ, సిరికొండ గిరిజనులు ధర్నాలో పాల్గొన్నారు. జీఓ నెంబర్ 3 రిజర్వేషన్ కు చట్టబద్ధత కల్పించి గిరిజన స్పెషల్ డీఎస్సీ నోటిఫికేషన్ జారీ చేయాలంటూ ప్లకార్డులు చేతు పట్టుకొని నిరసన కార్యక్రమంలో పాల్గొన్నారు. బోయ వాల్మీకిలపై ఉన్న శ్రద్ధ.. జీఓ నెంబర్ 3 అమలుపై ఎందుకు లేదు మిస్టర్ సీఎం జగన్ అంటూ ప్రశ్నించారు. అసెంబ్లీలో రాష్ట్ర ప్రభుత్వం చేసిన తీర్మానాన్ని ఆదివాసీలు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు. ఈ క్రమంలోనే బంద్ కు పిలుపునివ్వగా... మావోయిస్టు ఈ పరిణామాలపై లేఖ విడుదల చేశారు. ఈస్ట్ డివిజన్ కార్యదర్శి గణేష్ పేరుతో వచ్చిన ఈ లేఖలో ప్రభుత్వ విధానాలను వ్యతిరేకించింది. ఎన్నికల్లో లబ్ధిపొందేందుకు అధికార పార్టీ చేస్తున్న ప్రయత్నాలను తిప్పికొట్టాలని పిలుపు నిచ్చింది. మరోవైపు ప్రభుత్వం తీర్మానం మేరకు రిజర్వేషన్లు అమల్లోకి వస్తే తాము అన్ని విధాలుగా నష్టపోతామనే ఆదివాసీల భయం. ఉద్యోగ, ఉపాధి అవకాశాలు, రిజర్వేషన్ల కోటాకు గండిపడుతుందనే ఆందోళన వ్యక్తం అవుతోంది. ప్రభుత్వ నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ ఇప్పటికే ర్యాలీలు, సంప్రదాయ ఆయుధాలతో నిరసన ప్రదర్శనలు జరుగుతున్నాయి.ఇక ఎమ్మెల్యేలు, ప్రజాప్రతినిధులకు సెగ మొదలైంది. అసెంబ్లీలో తీర్మానాన్ని వ్యతిరేకించినందుకు బాధ్యత వహించాలన ఆదివాసీ సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి. 5 నుంచి 6 షెడ్యూల్లు, 1/70 కింద వచ్చిన హక్కుల పరిరక్షణకు కట్టుబడాలని పట్టుబడుతున్నారు. ఆదివాసీ సంఘాల బంద్ పిలుపుతో పోలీసు యంత్రాంగం అప్రమత్తమైంది. మావోయిస్టు పార్టీ కదలికలపై నిఘా పెంచింది. ఎమ్మెల్యేలు, ప్రజాప్రతినిధులు భద్రతకు ప్రత్యేక చర్యలు చేపట్టింది. సెక్యూరిటీని పెంచడంతో పాటు తీవ్రత ఎక్కువగా ఉన్న చోట్ల జాగ్రత్తలు పాటించాలనే సూచనలు జారీ అయ్యాయి. మార్చి 24న ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీలో ప్రభుత్వం రెండు కీలక తీర్మానాలకు ఆమోదం తెలిపింది. బోయ, వాల్మీకి కులాలను ఎస్టీ జాబితాలో చేర్చేందుకు, అలాగే దళిత క్రిస్టియన్లను ఎస్సీ జాబితాలో చేర్చాలని ఏపీ అసెంబ్లీ తీర్మానాలు చేసింది.


## ఆయుర్వేద ఫార్మసీలో ఔషధ ఉత్పత్తుల నూతన కేంద్రం ప్రారంభం

### - శాస్త్రోక్తంగా పూజల అనంతరం ప్రారంభించిన టీటీడీ ఛైర్మన్, ఈవో

తిరుపతి మార్చి 31నరసింగా పురంలోని శ్రీవేంకటేశ్వర ఆయుర్వేద ఫార్మసీలో నూతనంగా నిర్మించిన ఔషధ ఉత్పత్తుల తయారీ కేంద్రాన్ని శుక్రవారం టీటీడీ ఛైర్మన్ వైవి సుబ్బారెడ్డి, ఈవో ఎవి ధర్మారెడ్డి ప్రారంభించారు. అర్చకులు శాస్త్రోక్తంగా పూజలు నిర్వహించిన అనంతరం ఛైర్మన్,ఈవో నూతన భవనంతో పాటు మందుల ఉత్పత్తిని లాంఛనంగా ప్రారంభించారు. అనంతరం ఛైర్మన్ వైవి సుబ్బారెడ్డి మీడియాతో మాట్లాడారు.పూర్వీకులు మనకు అందించిన ప్రాచీన ఆయుర్వేద వైద్యాన్ని అభివృద్ధి చేయడానికి టీటీడీ ఎంతో కృషి చేస్తోందని ఆయన తెలిపారు.ఇందులో భాగంగా 1983లో ఆయుర్వేద వైద్య కళాశాలను, దానికి అనుబంధంగా ఆయుర్వేద ఆసుపత్రిని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఆయుర్వేద ఆసుపత్రి దినదినాభివృద్ధి చెందుతూ ప్రస్తుతం రాష్ట్ర వ్యాప్తంగా ఇక్కడికి వస్తున్న రోగులకు అత్యుత్తమ వైద్య సేవలు అందిస్తోందన్నారు.ఆయుర్వేద ఆసుపత్రికి అవసరమయ్యే మందులు సొంతంగా తయారుచేసుకోవడం కోసం నరసింగాపురంలో 1990వ సంవత్సరంలో 14.75 ఎకరాల్లో టీటీడీ ఆయుర్వేద ఫార్మసీని ఏర్పాటు చేసిందని ఆయన తెలిపారు.మొదట 10 రకాల మందులు మాత్రమే తయారు చేసిన ఈ ఫార్మసీ క్రమేణా 80 రకాల మందులు తయారు చేసి ఆయుర్వేద ఆసుపత్రితో పాటు తిరుపతి, తిరుమలలో డిస్పెన్సరీలకు సరఫరా చేస్తోందన్నారు. ఫార్మసీని మరింత అభివృద్ధి చేసి ఆయుర్వేద వైద్యాన్ని మరింతగా ప్రజలకు చేరువ చేయడానికి మా పాలకమండలి నిర్ణయించిందని ఛైర్మన్ వివరించారు. ఇందుకోసం ఫార్మసీ భవనాలనూ ఆధునీకరించడంతో పాటు, మూడు ఔషధఉత్పత్తి కేంద్రాలను నిర్మించి రూ.3.90 కోట్లతో అధునాతన యంత్ర పరికరాలను ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. ఇందులో మొదట విడతగా తొలి ఔషధ ఉత్పత్తి కేంద్రం శుక్రవారం ప్రారంభించినట్లు సుబ్బారెడ్డి చెప్పారు. ఇప్పటిదాకా సంవత్సరానికి రూ.1.5 కోట్లు విలువ గల మందులను తయారు చేసే ఈ ఫార్మసీలో ఉత్పత్తి సామర్థ్యం పెరిగి ఏడాదికి రూ.5 కోట్ల విలువ చేసే మందులను తయారు చేసే సామర్థ్యం లభిస్తుందని ఆయన తెలిపారు. ఇక్కడ తయారుచేసే ఆయుర్వేద మందులను టీటీడీ అవసరాలకు పోను, మిగిలినవి ఆయుష్ వైద్య శాలలకు విక్రయించేలా రాష్ట్ర ప్రభుత్వంతో ఒప్పందం జరిగిందని ఛైర్మన్ చెప్పారు.కొన్ని ప్రత్యేకమైన, ప్రాచుర్యం పొందిన మందులను టీటీడీ విక్రయశాలల్లో ప్రజలకు అందుబాటులోకి తేవడానికి ఆలోచిస్తున్నామని ఆయన చెప్పారు.శుక్రవారం ప్రారంభించిన ఉత్పత్తి కేంద్రంలో మొదటి విడతగా 10 రకాల ఔషధాలు తయారు చేస్తారన్నారు. భవిష్యత్‌లో 314 నూతన ఔషధాలు తయారు చేయడానికి ఏర్పాట్లు చేస్తున్నట్లు ఆయన వివరించారు. జేఈవో సదా భార్గవి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో చీఫ్ ఇంజినీర్ నాగేశ్వరరావు, ఆయుర్వేద ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ రేణు దీక్షిత్ , ఆయుర్వేద కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ మురళీ కృష్ణ, వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ సుందరం,ఈఈ మురళీ కృష్ణ, విజివో మనోహర్ ,ఆయుర్వేద ఫార్మసీ సాంకేతిక అధికారి డాక్టర్ నారప రెడ్డి ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## టీటీడీ ఛైర్మన్, ఈవో చే పుస్తకావిష్కరణ

తిరుపతి మార్చి 31 లక్నో, అహమ్మదా బాద్ కు చెందిన ఐఐఎం ప్రొఫెసర్లు ఎన్ రవిచంద్రన్, వెంకటరమణయ్య సుమారు మూడు సంవత్సరాలు కృషి చేసి రాసిన " మ్యానేజింగ్ సోషియల్ ఆర్గనైజేషన్స్ లెషన్ ఫ్రమ్ వరల్డ్ లార్జెస్ట్ పిలిగ్రమేజ్ సెంటర్" పుస్తకాన్ని టీటీడీ ఛైర్మన్ వైవి సుబ్బారెడ్డి,ఈవో ఎవి ధర్మారెడ్డి శుక్రవారం ఆవిష్కరించారు. శ్రీపద్మావతి విశ్రాంతి గృహంలో ఈ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఛైర్మన్ వైవి సుబ్బారెడ్డి మాట్లాడుతూ, పుస్తక రచయితలు 2017 నుండి 2021 వరకు టీటీడీ యాజమాన్య నిర్వహణ, భక్తుల రద్దీ నిర్వహణ, దర్శనం, అన్నప్రసాద వితరణ, లడ్డూ ప్రసాదాల తయారీ , పంపిణీ లాంటి అన్ని అంశాల్లో టీటీడీ యాజమాన్య పద్ధతుల గురించి పరిశీలన జరిపి ఆ వివరాలు రాశారని చెప్పారు. ప్రపంచంలోనే అతిపెద్ద కళ్యాణ కట్ట నిర్వహణ విధానం, మహిళలు తలనీలాలు సమర్పించడానికి మహిళా క్షురకులను నియమించిన విషయాలు కూడా చక్కగా వివరించారని చెప్పారు. కల్యాణకట్ట,అన్న ప్రసాదాల పంపిణీ , సామాజిక సేవా కార్యక్రమాలు మొదలుకుని ఆన్లైన్లో గదులు, దర్శనం టికెట్లు బుక్ చేసుకోవడం, విరాళాలు తీసుకోవడం లాంటి విషయాల్లో కూడా ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని టీటీడీ ఎలా వాడుకుంటుందో చక్కగా రాశారని చెప్పారు. ఎంతో ఓపికతో పుస్తకం రాసిన శ్రీ రవిచంద్రన్, శ్రీ వెంకటరమణయ్య ను అభినందించారు.ఇంకా 2021 తరువాత టీటీడీ నిర్వహణ, ఆస్తులు,నగదు, బంగారం డిపాజిట్ల అంశాలపై పాలక మండలి శ్వేత పత్రం ప్రకటించిన విషయం ఛైర్మన్ గుర్తు చేశారు. గో ఆధారిత వ్యవసాయం, గో ఆధారిత ప్రకృతి వ్యవసాయంతో పండించిన ఉత్పత్తులతో తిరుమల శ్రీవారికి నైవేద్యాలు తయారీ లాంటి నిర్ణయాల గురించి రచయితలకు తెలియజేశారు. శ్రీవద్మావతి హృదయాలయం ఏర్పాటు, చిన్నపిల్లల సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి నిర్మాణం, తిరుమలలో ప్లాస్టిక్ నిషేధం, విద్యుత్ వాహనాల వాడకం, ఉద్యోగులకు ఇళ్ల స్థలాల మంజూరు, కార్పొరేట్ ఆసుపత్రుల్లో నగదురహిత వైద్యం అంశాలను ఛైర్మన్ వివరించారు. వీటితో పాటు శ్రీవాణి ట్రస్ట్ ఏర్పాటు, దాని ఉద్దేశం, 10రోజుల వైకుంఠ ద్వార దర్శనం, ఎస్సి , ఎస్టీ, బిసి గ్రామాలకు చెందిన వారికి బ్రహ్మోత్సవాలు, వైకుంఠ ద్వార ఉచిత దర్శనంతో పాటు ఇతర అంశాలతో రెండవ ఎడిషన్ ముద్రించాలని ఛైర్మన్ కోరారు.



## బేడ బుడగ జంగం కులమునకు సీఎం గారు ఇచ్చిన హామీ నెరవేర్చాలి. తూర్పాటి మనోహర్.



కర్నూల్ ప్రతినిధి .. విభారే న్యూస్...యు కెన్ ప్లాజా ప్రెస్ క్లబ్ లో తూర్పాటి మనోహర్ మాట్లాడుతూ:- తేదీ:- 6-7-2022. కర్నూలు జిల్లా ఆదోని పట్టణం నందు జగనన్న విద్యా దీవెన బహిరంగ సభలో గౌరవ ముఖ్యమంత్రివర్యులు జగన్మోహన్ రెడ్డి గారు వాల్మీకి( బోయ) మరియు బేడ బుడగ జంగం కులమునకు న్యాయం జరిగే విధంగా కేంద్రానికి నివేదిక పంపే విధంగా చొరవ తీసుకుంటున్నామని తెలిపారు. కానీ వాల్మీకులకు, మాదాసి మదారి కురువ, నక్కల, దళిత క్రిస్టియన్స్, మున్నూరు కాపు, వంటి కులాలకు న్యాయం చేస్తూ, బేడ బుడగ జంగం కులమునకు న్యాయం చేయకపోవడం బాధాకరమైన విషయం. కానీ వాల్మీకుల గురించి ఏర్పాటు చేసిన జీవో నెంబర్ 52 ప్రకారం 5 నెలలోనే కమిషన్ రిపోర్ట్ తెప్పించుకొని అసెంబ్లీ తీర్మానం చేసి కేంద్రానికి నివేదిక పంపుతున్నారు. కానీ బేడ బుడగ జంగం కులంపై జీవో నెంబర్ 96, 104 ప్రకారం 2 సంవత్సరాల రెండు నెలల 18 రోజులు తమ రిపోర్టును రెండు దఫాలుగా ఇచ్చిన వాటికి న్యాయం చేయకపోవడం ఆంతర్యం ఏమిటి? అనగా జన, రాజకీయ, ఉద్యోగరీత్యా, ఉన్న కులాలకే నా న్యాయం చేసేది, మాలాంటి సంచార కులాలకు న్యాయం జరగదా! ఆవేదనతో కుమిలిపోవాల్సిన స్థితి ఏర్పడినది. ఇదేనా పాలకుల వ్యవస్థ, ప్రభుత్వాలు మారుతున్న మా తలరాతలు మారవా! డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాజ్యాంగం ప్రకారం ప్రమాణం చేస్తూ, న్యాయం చేసేది ఇదేనా! కనుక నేటికైనా అన్ని విధాలుగా జీవోలు చట్టాలు కమిషన్ రిపోర్ట్స్ గౌరవం ముఖ్యమంత్రి హామీ మేరకు మాకు న్యాయం చేయాలి. లేనిచో మాదిగ దండోరా వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ ఆధ్వర్యంలో మే 2న భవిష్యత్ కార్యాచరణ ప్రకటించబోతున్నామని తెలిపారు. తూర్పాటి మనోహర్ ఆంధ్ర ప్రదేశ్ సంక్షేమ సంఘం అధ్యక్షులు, కొండపల్లి గోకారి ఉపాధ్యక్షులు, గౌరవాధ్యక్షులు సిరిగిరి జమ్మన్న, సిరివాటి రంగస్వామి, ఎ. మద్దిలేటి, కళ్యాణం మారెప్ప, దూపం చిన్న రాముడు, డీకే రంగస్వామి,ఎ. పెద్ద చింతలయ్య మొదలగువారు పాల్గొన్నారు.

## అమ్మవారికి కొబ్బరికాయలు సమర్పణ

నంద్యాల మా ప్రతినిధి (విభూరె న్యూస్) శ్రీశైల మహాక్షేత్రం లో శుక్రవారం అమ్మవారి ఆలయం ప్రదక్షిణ మండపంలో కొబ్బరికాయలు రాశిగా పోసి, పసుపు కుంకుమలతో పూజాదికాలు నిర్వహించిన అనంతం శ్రీ భ్రమరాంబ దేవికి ఆలయ అధికారులు, అర్చకులు శాస్త్రోక్తంగా కొబ్బరి కాయలు సమర్పించారు. చైత్రమాసంలో పౌర్ణమి తర్వాత వచ్చే మంగళవారం లేదా శుక్రవారం రోజున భ్రమరాంబ దేవికి కుంభత్సవం జరిపించడం సంప్రదాయం. ఈ సంవత్సరం ఏప్రిల్ 11 న కుంభత్సవం నిర్వహించనున్నారు. ఈ కుంబోత్సవంలో శ్రీ వేషంలో ఉన్న పురుషుడు అమ్మవారికి కుంభహారతి సమర్పించడం ప్రధాన ఘట్టం. కుంభోత్సవాన్ని పురస్కరించుకొని మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు ముగిసిన వెంటనే వచ్చే ప్రతి మంగళ, శుక్రవారం రోజులలో అమ్మవారికి కొబ్బరికాయలు సమర్పిస్తున్నారు.



# నేడు నంద్యాలలో గిరిజనుల భారీ ర్యాలీ



నంద్యాల మా ప్రతినిధి (విభారె న్యూస్) వేలాది మంది తరలిరానున్న గిరిజనులు..బోయ, వాల్మీకులను చేర్చే తీర్మానాన్ని వ్యతిరేకిస్తూ ప్రభుత్వంపై గిరిజనులు తిరుగుబాటుబోయ, వాల్మీకులు, బెంతు ఒరియాలను ఎస్టీ జాబితాలో చేర్చేందుకు శాసనసభలో చేసిన తీర్మానానికి వ్యతిరేకంగా నంద్యాలలో నేడు గిరిజన ఐక్య కార్యాచరణ కమిటీ ఆధ్వర్యంలో భారీ ఎత్తున ర్యాలీ నిర్వహిస్తున్నట్లు ఆంధ్రప్రదేశ్ గిరిజన ప్రజా సమాఖ్య రాష్ట్ర అధ్యక్షుడు రాజు నాయక్ గిరిజనులకు పిలుపునిచ్చారు.శుక్రవారం నంద్యాల పట్టణంలోని స్థానిక తాసిల్దార్ కార్యాలయం నందు గిరిజనులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాజు నాయక్ మాట్లాడుతూ. బోయ వాల్మీకులను ఎస్టీ జాబితాలో చేర్చుతూ వైసిపి ప్రభుత్వం శాసనసభలో తీర్మానం చేసి కేంద్రానికి పంపుటను వ్యతిరేకిస్తూ ఉద్యమం చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు గిరిజనుల హక్కులను అధికారాలను కాలరాయడమేనని అన్నారు. తీర్మానాన్ని వెనక్కి తీసుకోవాలని ర్యాలీ నిర్వహిస్తున్నామన్నారు. ఈ ర్యాలీకి గిరిజనులు వేలాదిగా తరలివచ్చి మన హక్కులను కాపాడుకుందాం అని రాష్ట్ర అధ్యక్షుడు రాజు నాయక్ పిలుపునిచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం శాసనసభలో ఎస్టీ జాబితాలో చేసే తీర్మానాన్ని రాజ్యాంగ విరుద్ధమని, ప్రభుత్వం ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. గిరిజనుల గొంతు కోసే నిర్ణయాలు ప్రభుత్వం తీసుకోవడం యావత్ గిరిజన ప్రజానీకానికి బుద్ధిబండగా మారిందని వాపోయారు. పార్టీలకు, సంఘాలకు, రాజకీయాలకతీతంగా యువకులు గిరిజన మహిళలు, ఉద్యోగులు, మేధావులు రాజ్యాంగం మనకు ఇచ్చిన హక్కులను కాపాడుకునేందుకు భారీగా తరలివచ్చి ర్యాలీ జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో జిపిఎస్ రాష్ట్ర సహాయ కార్యదర్శి రవి నాయక్, ఉపాధ్యక్షుడు మల్లేష్ నాయక్, విక్రమ్ నాయక్, రవీంద్ర నాయక్, ఎరుకల రామాంజి, తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా పోలీస్ కార్యాలయంలో పోలీస్ గ్రీవియన్స్ డే.



నంద్యాల మా ప్రతినిధి (విభారె న్యూస్) పోలీసు సిబ్బంది సమస్యల పరిష్కారం కొరకు ఈ రోజు నంద్యాల జిల్లా ఎస్పీ శ్రీ కె.రఘువీర్ రెడ్డి గారు జిల్లా పోలీసు కార్యాలయంలో శుక్రవారం పోలీసు గ్రీవియన్స్ డే నిర్వహించారు. జిల్లాలో వివిధ పోలీసు స్టేషన్లు ఆయా విభాగాలలో విధులు నిర్వర్తిస్తున్న పోలీసు సిబ్బంది వారి మ్యూచువల్ ట్రాన్స్ఫర్, మెడికల్ గ్రౌండ్స్, రిక్వెస్ట్ బదిలీల గురించి జిల్లా ఎస్పీ గారికి స్వయంగా విన్నవించుకున్నారు. జిల్లా ఎస్పీ గారు సిబ్బంది సమస్యలను విని, వారి సమస్యలకు తగిన పరిష్కారం చూపుతామని సిబ్బందికి భరోసా కల్పించారు.ఈ కార్యక్రమంలో భాగంగా ఆర్మడు రిజర్వు పోలీస్ సిబ్బంది మొబిలైజేషన్ కార్యక్రమంలో ఉన్నందున వారి యొక్క సమస్యలను అక్కడే తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఏఆర్ సిబ్బంది యొక్క విధి నిర్వహణ నిరంతరం సవాళ్లతో కూడుకున్నదని ఆరోగ్యాన్ని అశ్రద్ధ చేయకుండా చూసుకోవాలని అదేవిధంగా మీ పిల్లల చదువుల విషయంలోనూ మీకున్న అనారోగ్య సమస్యల విషయంలోనూ మరి ఏ ఇతర సమస్య ఉన్న నన్ను నేరుగా సంప్రదించవచ్చునని మీ సమస్యలను పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు.సిబ్బంది యొక్క ఫిర్యాదుల సమస్యలను పరిష్కరించాలని సంబంధిత జిల్లా పోలీసు కార్యాలయ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ గారితో పాటు ,స్పెషల్ బ్రాంచ్ సీఐ దస్తగిరిబాబు పాల్గొన్నారు.

## సమిష్టి విధులతో ప్రజలకు మెరుగైన సేవలందించండి--జిల్లా ఎస్పీ శ్రీ కె. రఘువీర్ రెడ్డి

నంద్యాల మా ప్రతినిధి (విభారె న్యూస్) నంద్యాల జిల్లా ఎస్పీ శ్రీ కె.రఘువీర్ రెడ్డి జిల్లా సాయుధ పోలీసు బలగాలు ఏర్పాటు చేసిన "మొబిలైజేషన్ " ఫస్ట్ ఫేస్ ముగింపు కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ గారు మాట్లాడుతూ నంద్యాల జిల్లా ఏర్పడిన తర్వాత మొదటిసారిగా ఈ మొబలైజేషన్ కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. దీనిని జిల్లా సాయుధ పోలీసు బలగాలు సద్వినియోగం చేసుకొని క్రమశిక్షణతో విధులు నిర్వర్తిస్తూ జిల్లా పోలీసుశాఖకు మంచి పేరు తీసుకురావాలని సిబ్బందికి తెలియజేశారు. ఏ.ఆర్ సిబ్బందికి ప్రతీ ఏటా మొబలైజేషన్ కార్యక్రమం అనేది ఒక రీఫ్రెష్మెంట్ కోర్స్ లాంటిదని మిాదైనందిన విధులలో మెరుగుపరుచుకునేందుకు విధులలో నైపుణ్యం, ఫిజికల్ ఫిట్నెస్ ను మెరుగుపరచడం జరగాలని,ఉద్యోగంలో చేరే ముందు శిక్షణలో నేర్చుకున్న తర్ఫీదు అంశాలను మరోసారి గుర్తు చేసుకుంటూ మరింత సమర్థవంతంగా తీర్చిదిద్దుకునేందుకు ఈ మొబలైజేషన్ కార్యక్రమం దోహదం చేస్తుందన్నారు.ఈ సందర్భంగా ఏఆర్ సిబ్బంది మొబలైజేషన్ ఫస్ట్ ఫేస్ కార్యక్రమంలో సిబ్బంది ఆయుధాల భాగములను విభజించడం మరియు జోడించడం కార్యక్రమాన్ని దగ్గరుండి పర్యవేక్షించారు ఇందులో మెలకువలను సూచనలను వారికి తెలియజేశారు. అంతేకాక లాఠీ డ్రిల్ మరియు మాబు ఆపరేషన్ ఏ విధంగా చేయాలి అనేదాని గురించి ఈ మొదటి ఫేస్ కార్యక్రమంలో సిబ్బందికి వివరించడం జరిగిందని తెలియజేశారు.ఏ.ఆర్ పోలీసుల దైనందిన విధులు సవాళ్లతో కూడుకున్నవేనన్నారు. ఆరోగ్యానికి అత్యధిక ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. ఆరోగ్యాంగా ఉన్నపుడే సమర్థవంతంగా విధులు నిర్వర్తించడానికి వీలౌతుందన్నారు. ఇందులో భాగంగా ఏఆర్ సిబ్బందికి అందరికీ మెడికల్ క్యాంపు నిర్వహించి సిబ్బంది అందరికీ పరీక్షలు చేయనున్నట్లు తెలిపారు మరియు సిబ్బంది అందరూ ఆరోగ్యంగా ఉండడానికి యోగా, ధ్యానం గురించి ప్రత్యేక తరగతులు నిర్వహించడం జరిగిందన్నారు. మొబిలైజేషన్ లో భాగంగా ప్రత్యేక తరగతులు నిర్వహించడం జరిగిందన్నారు. బి.డి టీం, ప్రిజనర్స్ ఎస్కార్ట్ , పి.ఎస్ .ఒ లు, డ్రైవర్స్ , తదితర సిబ్బంది తమకు కేటాయించిన విధుల్లో నైపుణ్యాన్ని బాగా మెరుగుపరుచుకోవాలని పలు మెళకువలు సూచించారు.



## కౌన్సిల్ సమావేశంలో సమస్యల పై ఎకరవు పెట్టిన అధికార పార్టీ కౌన్సిలర్లు



నంద్యాల మా ప్రతినిధి (విభూరె న్యూస్) నంద్యాల మున్సిపల్ కార్యాలయం లో కౌన్సిల్ సాధారణ సమావేశం శుక్రవారం నిర్వహించారు. ఛైర్ పర్సన్ మహాబున్నిసా అధ్యక్షతన తో కమిషనర్ ఆధ్వర్యంలో సభ కార్యక్రమం నిర్వహించారు . ముఖ్య అతిథిగా నంద్యాల ఎమ్మెల్యే శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి పాల్గొన్నారు. అజెండా లోని అంశాలను కౌన్సిలర్లుకు సభా లో వినిపించారు. అనంతరం అజెండా లోని అంశాలపై ఛైర్ పర్సన్ మహాబున్నిసా ఆమోదం తెలిపారు. ముఖ్యంగా నీటి సమస్య. పార్కు అభివృద్ధి పై. కుక్కల కట్టడిపై. . అధికార పార్టీ కౌన్సిలర్లు నీటి సమస్య పై ఎమ్మెల్యే కు వివరించారు. కొందరు కౌన్సిలర్లు ప్రజలకు సమాధానం చెప్పలేక పోతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు . ఎమ్మెల్యే వెంటనే అధికారులకు నంద్యాల యందు నీటి సమస్య రాకుండా పరిష్కరించాలని హెచ్చరించారు. అధికారులు ఈ రెండు నెలలు క్షేత్రస్థాయిలో ఉండి నీటి ఎద్దడి నివారణకు చర్యలు తీసుకోవాలని కోరారు. నీటి సమస్య పై ఎమ్మెల్యే అధికారులకు తగు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కమిషనర్ వెంకట దాస్. ఎమ్ ఈఈ రమణ మూర్తి. డీఈలు జయ భారతి రెడ్డి. శ్రీనివాస్ రెడ్డి. మదు కుమార్. టౌన్ ప్లానింగ్ అధికారులు రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.

### గుట్టు చప్పుడు కాకుండా నగర పంచాయతీ బడ్జెట్ సమావేశాలు

- వంతనపాడే విలేకరులకే సమాచారం
- ప్రశ్నించిన విలేకరులపై చిందులేసిన కమిషనర్

నంద్యాల మా ప్రతినిధి (విభూరె న్యూస్) : ఏదైనా సంస్థ కానీ వ్యవస్థ గాని అభివృద్ధి పథంలో నడవడానికి బడ్జెట్ నివేదిక కీలక పాత్ర వహిస్తుంది. అలాంటి బడ్జెట్ సమావేశమే బేతంచెర్ల నగర పంచాయతీలో తూ తూ మంత్రంగా శుక్రవారం ముగిసింది . నగర పంచాయతీ అభివృద్ధిలో ఎంతో కీలకమైన బడ్జెట్ రూపకల్పన సమాచారం ప్రచార సాధనాలు ద్వారా ప్రజా ప్రతినిధులకు ప్రజలందరూకు చేరవేయాల్సిన బాధ్యత అధికారులపై ఉంటుంది. అయితే బేతంచెర్ల నగర పంచాయతీ అధికార గణం కేవలం తమకు వంతనపాడే విలేకరులకు మాత్రమే సమాచారం ఇచ్చి మిగిలిన వారికి ఎలాంటి సమాచారం లేకుండా గుట్టు చప్పుడు కాకుండా బడ్జెట్ సమావేశం ముగించడం పై పట్టణంలో చర్చనీయాంశంగా మారింది. ప్రజలకు చెప్పాల్సిన విషయాన్ని కూడా తమకు ఎందుకు తెలప లేదని ప్రశ్నించిన విలేకరులపై నగర పంచాయతీ కమిషనర్ రమేష్ బాబు చిందులేయడం వెనక ఆంతర్యమేమి ఏమిటో అధికారులే చెప్పాలి. సమావేశంలో నగర పంచాయతీ కమిషనర్ సమర్పించిన బడ్జెట్ నివేదిక చదివేటప్పుడు చైర్మన్ బడ్జెట్ నివేదిక అంటే ఇదేనా అని కమిషనర్ వైపు దీనంగా చూడడం గమనహారం. ఏదిఏమైనా ప్రజలకు సంబంధించిన అంశాలను సమాచార సాధనాల ద్వారా ప్రజలకు చేరే విధంగా ఉన్నతాధికారులు చర్యలు చేపట్టాలని పలువురు కోరుతున్నారు.



# దాస్ కా ధమ్కీ రీసౌండ్? వారం రోజుల్లో ఎంతంటే?

విశ్వక్ సేన్ హీరోగా స్వీయ దర్శకత్వంలో తెరకెక్కించిన సినిమా దాస్ కా ధమ్కీ. అవుట్ అండ్ అవుట్ కమర్షియల్ యాక్షన్ ఎంటర్టైనర్ గా తెరకెక్కిన ఈ మూవీని విశ్వక్ సేన్ సొంత ప్రొడక్షన్ హౌస్ లోనే తెరకెక్కింది. ఇక ఆయన కెరియర్ లోనే హైయెస్ట్ బడ్జెట్ తో మూవీ నిర్మించాడు. మూవీలో డ్యూయల్ రోల్ లో విశ్వక్ నటించడం విశేషం.రెండు భిన్నమైన నేపథ్యాలు ఉన్న క్యారెక్టర్ పోషించి మెప్పించాడు. ఇక కమర్షియల్ సక్సెస్ అందుకోవాలనే విశ్వక్ కోరిక దాస్ కా ధమ్కీ మూవీతో సాధ్యం అయ్యిందని చెప్పాలి. ఇప్పటికే యంగ్ హీరోగా తనకంటూ యునిక్ బ్రాండ్ క్రియేట్ చేసుకున్న విశ్వక్ కి ఈ సినిమా హీరోగా సక్సెస్ ఇవ్వడంతో పాటు దర్శకుడిగా కూడా అతనిని మరో మెట్టు ఎక్కించింది.ఇక నిర్మాత కూడా లాభాలు తెచ్చిపెట్టింది. విశ్వక్ కెరియర్ లోనే హైయెస్ట్ ఫస్ట్ డే కలెక్షన్స్ ని ఈ మూవీ సొంతం చేసుకుంది.ఇదిలా ఉంటే ఈ సినిమా వన్ వీక్ కంప్లీట్ చేసుకుంది. ఈ మొదటి వారంలో ఏకంగా 20.80 కోట్ల గ్రాస్ ని మూవీ రాబట్టడం విశేషం.అంటే ఇప్పటికే ఈ మూవీ బ్రేక్ ఎవెన్ కూడా సంపాదించుకొని లాభాల్లో కొనసాగుతుందని తెలుస్తుంది. మొదటి మూడు రోజుల్లోనే ఈ సినిమా బ్రేక్ ఎవెన్ ని సాధించడం విశేషం. ప్రస్తుతం వచ్చే ప్రతి పైసా లాభంలోనిదే. విశ్వక్ కెరియర్ లోనే ఈ మూవీ హైయెస్ట్ గ్రాస్ కలెక్ట్ చేసిన చిత్రంగాను నిలిచింది అని చెప్పాలి.ప్రస్తుతం థియేటర్స్ లోకి దసరా మూవీ రావడంతో ధమ్కీ బజ్ కొంత తగ్గే అవకాశం ఉంది. ఏది ఏమైన విశ్వక్ కెరియర్ లో హీరోగా సక్సెస్ సాధించిన కమర్షియల్ హీరో ఇమేజ్ తో పాటు బ్లాక్ బస్టర్ ని దమ్కీ మూవీతో అందుకున్నాడు అని చెప్పాలి. మరి లాంగ్ రన్ లో ఈ సినిమా ఏ స్థాయిలో కలెక్షన్స్ రాబడుతుంది అనేది వేచి చూడాలి.




# రావణాసుర సెన్సార్ రిపోర్ట్.. ఇది ఊహించలేదు రాజా

మాస్ మహారాజ్ రవితేజ హీరోగా సుదీర్ వర్మ దర్శకత్వంలో తెరకెక్కిన మూవీ రావణాసుర. ఈ సినిమా ఏప్రిల్ 7న ప్రేక్షకుల ముందుకి వస్తుంది. భారీ బడ్జెట్ తో తెరకెక్కిన ఈ సినిమాని హై వోల్టేజ్ యాక్షన్ థ్రిల్లర్ కథాంశంతో ఆవిష్కరించారు. తాజాగా రిలీజ్ అయిన ట్రైలర్ ఈ మూవీపై అంచనాలు అమాంతం పెంచేసింది. ట్రైలర్ గా హై వోల్టేజ్ యాక్షన్ సీక్వెన్స్ ని ఆవిష్కరించారు.అలాగే రవితేజ క్యారెక్టర్ ని కూడా నెగిటివ్ షేడ్స్ ఉన్న హీరోగా ప్రెజెంట్ చేశారు. దీనిని బట్టి సుదీర్ వర్మ ఏదో ఇంటరెస్టింగ్ కథని చెప్పబోతున్నాడు అనే ప్రచారం తెరపైకి వచ్చింది. ఇక యాక్షన్ సీక్వెన్స్ ఒక ఎత్తయితే ఈ మూవీలో ఏకంగా ముగ్గురు హీరోయిన్స్ ఉన్నారు. ఫరియా అబ్దులా మేఘా ఆకాష్ అనూ ఇమ్మాన్యుయేల్ లీడ్స్ గా నటించారు.కఫరియా మేఘా ఆకాష్ పాత్రలకి మూవీలో మంచి ప్రాధాన్యత ఉన్నట్లుగా ట్రైలర్ చూస్తూ ఉంటే అర్ధమవుతుంది. ఇదిలా ఉంటే ఈ మూవీ తాజాగా సెన్సార్ పూర్తి చేసుకుంది. సెన్సార్ సభ్యులు ఈ మూవీకి ఏ సర్టిఫికేట్ ఇచ్చారు. హై వోల్టేజ్ యాక్షన్ సీక్వెన్స్ ఎక్కువగా ఉండటం వలన దీనికి సెన్సార్ ఏ సర్టిఫికేట్ ఇచ్చినట్లుగా తెలుస్తుంది.ఈ మూవీ రన్ టైం ఎంత అనేది తెలియాల్సి ఉంది. ఇదిలా ఉంటే ఈ సినిమా ప్రమోషన్స్ ని ఇప్పటికే రవితేజ స్టార్ట్ చేశాడు.ఒకటో తేదీ నుంచి అగ్రిసేవ్ మోడ్ లో ప్రమోషన్ ఉండబోతుంది అని తెలుస్తుంది. ఇక రిలీజ్ కి రెండు మూడు రోజుల ముందు ప్రీరిలీజ్ ఈవెంట్ కూడా నిర్వహించబోతున్నారు.ఇక ఈ ఈవెంట్ కి గెస్ట్ గా ఎవరిని పిలవాలనే విషయంపై చిత్ర యూనిట్ ఆలోచిస్తుంది. మెగాస్టార్ చిరంజీవిని ఆహ్వానించే అవకాశం ఉందనే మాట కూడా వినిపిస్తుంది. ఇక ఈ ఏడాది వాల్తేర్ వీరయ్యతో సూపర్ హిట్ ని ఖాతాలో వేసుకున్న రవితేజ ఇప్పుడు రావణాసుర మూవీతో మరో బ్లాక్ బస్టర్ హిట్ కొట్టాలని చూస్తున్నాడు.



# 44 ఏళ్ల తర్వాత.. 'వరల్డ్కప్ రేసు' నుంచి లంక అవుట్! ఎందుకిలా? కివీస్ వల్లే అప్పుడలా..




1996 వరల్డ్కప్ ఛాంపియన్స్.. 2007, 2011 ప్రపంచకప్ రన్నరప్.. ఇవీ వన్డే క్రికెట్లో శ్రీలంక సాధించిన అద్భుతాలు.అయితే ఇదంతా గతం. కట్చేస్తే .. 2023 వన్డే వరల్డ్కప్నకు నేరుగా అర్హత సాధించని జట్టుగా లంక అప్రతిష్టను మూటగట్టుకుంది.అర్జున రణతుంగ, అరవింద డిసిల్వా, సనత్ జయసూర్య, మహేళ జయవర్దనే, కుమార సంగక్కర, చమిందా వాస్ సహా ఎందరో హేమాహేమీలను అందించిన శ్రీలంక క్రికెట్ ఇప్పుడు కనీసం వన్డే వరల్డ్కప్కు నేరుగా అర్హత సాధించడంలో విఫలమవ్వడం అందరిని విస్మయపరిచింది.44 ఏళ్ల తర్వాత లంక మళ్లీ వన్డే వరల్డ్కప్లో అడుగుపెట్టడం కోసంక్వాలిఫయర్స్ ఆడాల్సిన దుస్థితిఏర్పడింది. వరుస ఓటములు లంక అవకాశాలను దెబ్బకొట్టాయి. కాగా రెండు టెస్టులు, మూడు వన్డేలు, మూడు టీ20 మ్యాచ్ల సిరీస్ ఆడేందుకు శ్రీలంక న్యూజిలాండ్ పర్యటనకు వెళ్లింది.అప్పుడలా.. ఇప్పుడిలా అడ్డుకున్న కివీస్ఇందులో భాగంగా రెండు టెస్టుల్లో పోరాడి ఓడిన లంక జట్టు.. టీమిండియా- ఆస్ట్రేలియా మధ్య బోర్డర్- గావస్కర్ ట్రోఫీ ఫలితం నేపథ్యంలో ప్రపంచ టెస్టు చాంపియన్షిప్ ఫైనల్ చేరే అవకాశాలను కోల్పోయింది. తొలి మ్యాచ్లో కేవలం రెండు వికెట్లతో ఓటమి పాలైన కరుణ రత్నే బృందం.. రెండో టెస్టులో ఇన్నింగ్స్ 58 పరుగుల తేడాతో పరాజయం పాలైంది.ఇక శ్రీలంక డబ్ల్యూటీసీ ఫైనల్ ఆశలపై నీళ్లు చల్లిన కివీస్.. తాజాగా వన్డే ప్రపంచకప్లో నేరుగా అడుగుపెట్టే అవకాశం లేకుండా చేసింది. తొలి వన్డేలో 198 పరుగులతో ఘన విజయం సాధించిన న్యూజిలాండ్.. శుక్రవారం నాటి మూడో మ్యాచ్లో 6 వికెట్ల తేడాతో జయకేతనం ఎగురవేసింది.కాగా రెండో వన్డే వర్షం కారణంగా రద్దు కావడంతో సిరీస్ 2-0తో సొంతం చేసుకుంది. దీంతో వన్డే సిరీస్ కోల్పోయిన దసున్ షనక బృందం ప్రపంచకప్-2023 టోర్నీకి నేరుగా అర్హత సాధించే అవకాశం కూడా చేజార్చుకుంది. ఈ క్రమంలో జింబాబ్వేలో జూన్లో జరుగనున్న ఐసీసీ మెన్స్ క్రికెట్ వరల్డ్కప్ క్వాలిఫయర్ ఆడాల్సి ఉంటుంది.కాగా కివీస్తో మూడో వన్డేలో ఓటమితో ఐసీసీ వన్డే సూపర్లీగ్ పాయింట్ల పట్టికలో శ్రీలంక తొమ్మిదోస్థానంలో నిలిచింది. ఇదిలా ఉంటే.. ఎనిమిదో స్థానంలో ఉన్న వెస్టిండీస్కు సౌతాఫ్రికా నుంచి ప్రమాదం పొంచి ఉంది. నెదర్లాండ్స్తో సిరీస్లో సత్తా చాటితే ప్రొటిస్ విండీస్ను వెనక్కినెట్టి రేసులో మరో ముందడుగు వేస్తుంది. కాగా భారత్ వేదికగా అక్టోబరులో వన్డే వరల్డ్కప్-2023 ఈవెంట్ ఆరంభం కానుంది.

# హోంగ్రౌండ్లో ఢిల్లీ ఆడే మ్యాచ్లకు పంత్!

టీమిండియా ఆటగాడు రిషబ్ పంత్ విషయంలో ఢిల్లీ క్యాపిటల్స్ కీలక నిర్ణయం తీసుకుంది. యాక్సిడెంట్ కారణంగా ఈ ఏడాది ఐపీఎల్కు పంత్ దూరమయ్యాడు.అతను లేని లోటును మరో రకంగా (జట్టుతో పాటు డగౌట్లో అతను ఉండడం లేక అతని జెర్సీ నెంబర్ ఉన్న టీషర్ట్ను ఆటగాళ్లు ధరించేలా) తీర్చుకోవాలని ఢిల్లీ క్యాపిటల్స్ భావించింది. ఈ మేరకు ఢిల్లీ అండ్ డిస్ట్రిక్ట్ క్రికెట్ అసోసియేషన్ (డీడీసీఏ)రంగంలోకి దిగింది. పంత్కు అభ్యంతరం లేకపోతే.. ఢిల్లీ క్యాపిటల్స్ తమ హోం గ్రౌండ్ అయిన అరుణ్ జైట్లీ స్టేడియంలో ఆడే మ్యాచ్లను వీక్షించేందుకు డగౌట్లో ప్రత్యేక ర్యాంప్ను ఏర్పాటు చేస్తామని డీడీసీఏ తెలిపింది.డీడీసీఏ డైరెక్టర్ శ్యామ్ శర్మ మాట్లాడుతూ.. "ఐపీఎల్ 16వ సీజన్ పంత్ ఆడకపోయినా డగౌట్లో ఉంటే బాగుంటుందని ఢిల్లీ క్యాపిటల్స్ భావిస్తోంది. అందుకే మేము ఒక ఆలోచన చేశాం. పంత్ గ్రౌండ్లో ఉంటే కంఫర్ట్గా ఫీలవుతాడంటే అతని కోసం ప్రత్యేక ఏర్పాట్లు చేస్తాం. అతన్ని జాగ్రత్తగా చూసుకునేందుకు ప్రత్యేక మెడికల్ టీం సహా ఇంటి నుంచి స్టేడియానికి తీసుకురావడానికి ప్రత్యేక ట్రాన్స్పోర్ట్ సదుపాయం కూడా కల్పిస్తాం. పంత్ దీనికి ఒప్పుకుంటే ఢిల్లీ క్యాపిటల్స్ ఫ్రాంచైజీ డగౌట్లో అతని కోసం ప్రత్యేక ర్యాంప్ను ఏర్పాటు చేయనుంది." అని చెప్పుకొచ్చాడు.ఇక ఢిల్లీ క్యాపిటల్స్ హెడ్కోచ్ రికీ పాంటింగ్ కూడా పంత్ విషయమై తెగ ఫీలయ్యాడు. పంత్ లేని లోటు మాకు తెలుస్తుందని.. అతను ఐపీఎల్కు దూరమైనప్పటికి ఏదో ఒకలా అతను జట్టుతో పాటు ఉండేలా ప్లాన్ చేసుకుంటామని తెలిపాడు. అందుకు పంత్ జెర్సీ నెంబర్తో కూడిన టీషర్ట్లను ప్రత్యేకంగా తయారు చేయించి జట్టు మొత్తం ధరించేలా చూస్తామన్నాడు. అవసరమైతే పంత్ను డగౌట్లో కూర్చొబెట్టి మ్యాచ్లు వీక్షించే అవకాశం కల్పిస్తాం. అందుకు ప్రత్యేక ఏర్పాట్లు చేస్తాం అని పాంటింగ్ పేర్కొన్నాడు.

EDITED, PRINTED,PUBLISHED AND OWNED BY AVULA VIJAYA BHASKARA REDDY PRINTED AT SRI SANTOSH PRINTERS SHOP NO. 67-58/A2,OPP TAMIL NADU MERCANTILE BANK, OLD BUSTAND, KURNOOL - 518 001. ANDHRA PRADESH.
PUBLISHED FROM AVULA HUSSAIN REDDY COLONY,7-5-230, NANDYAL ROAD ALLAGADDA-518 543. KURNOOL DISTRICT. ANDHRA PRADESH. EDITOR : AVULA VIJAYA BHASKARA REDDY. RNI No : APTEL/2019/77190